RNI No. APTEL/2012/53127
TELANGANA VANI TELUGU DAILY
# తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక
The Voice of Telangana
Published From KARIMNAGAR, HYDERABAD, ADILABAD, NIZAMABAD, WARANGAL, KHAMMAM, NALGONDA,
సంపుటి: 16 | సంచిక: 19 | ఎడిటర్ : జేరిపోతుల సంపత్, కరీంనగర్ | బుధవారం 22-4-2026 | పేజీలు: 8 | వెల: రూ. 2.00

తెలంగాణ వాణి
TELANGANA VANI TELUGU DAILY
తెలుగు దినపత్రిక
R N I No. APTEL/2012/53127
The Voice of Telangana
విలేకరులు కావలెను
తెలంగాణ వాణి దినపత్రికలో పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు, నియోజకవర్గం, మండలాలవారీగా అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను. ఆసక్తిగలవారు ఈ క్రింది నెంబరుకు సంప్రదించగలరు.
9182328292

# గ్రీన్ జోన్‌గా గోదావరి నది తీరం



- చెత్త డంప్ యార్డు నుంచి గ్రీన్ జోన్‌గా రూపాంతరం
- వంతెనపై వీధిలైట్లు, గ్రీన్ కవర్‌తో భద్రత
- సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట



భద్రాచలం, ఏప్రిల్ 21(తెలంగాణ వాణి) భద్రాచలంలోని గోదావరి నది తీర ప్రాంతంలో దశాబ్దాలుగా ఉన్న చెత్త డంప్ సైటును గ్రీన్ జోన్‌గా మార్చేందుకు చేపట్టిన చర్యలు మంచి ఫలితాలు ఇస్తున్నాయని సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట తెలిపారు. మంగళవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన గత ఏడాది చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. గోదావరి కరకట్ట ప్రాంతంలో సమగ్ర గ్రీన్ కార్యక్రమాన్ని ప్రారంభించడంతో ప్రకృతి వనం ఏర్పాటుకు మార్గం సుగమమైందన్నారు. అక్టోబర్ 2025, ఫిబ్రవరి 2026 నెలల్లో ప్లాస్టిక్ వ్యర్థాలను సుమారు 100 కిలోల వరకు తొలగించగా, ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుని ఐదు ఎకరాల్లో పదివేల యూకలిప్టస్ మొక్కలను నాటినట్లు చెప్పారు. ఈ మొక్కల సంరక్షణ బాధ్యతను గ్రామపంచాయతీ చేపట్టిందన్నారు. నవంబర్, డిసెంబర్ 2025లో భారీ యంత్రాలతో దశాబ్దాలుగా పేరుకుపోయిన చెత్తను తొలగించి, భూమిని శుభ్రపరచి ప్లాంటేషన్‌కు సిద్ధం చేశారని తెలిపారు. బయో రీమిడియేషన్ చర్యలతో ప్రాంతం పర్యావరణ పరిరక్షణ దిశగా ముందుకు సాగుతోందన్నారు.



రాబోయే రెండు నుంచి 3 సంవత్సరాల్లో ఈ ప్రాంతం పూర్తిగా గ్రీన్ జోన్‌గా మారి గోదావరి తీర ప్రాంత పర్యావరణ ఆరోగ్యం గణనీయంగా మెరుగుపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. దీని ద్వారా స్థానిక ప్రజల ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని పేర్కొన్నారు. సారపాక--భద్రాచలం వంతెనపై జాతీయ రహదారి అధికారులతో సమన్వయం చేసుకుని 2026 మార్చిలో వీధి దీపాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీర్ఘకాలంగా ఉన్న భద్రత సమస్యకు ఇది పరిష్కారమైందన్నారు. సీఎస్ఆర్ కార్యక్రమాల కింద ఐటీసీ సహకారంతో వంతెనకు ఇరువైపులా పూల మొక్కలు నాటడం, గ్రీన్ కవర్ పెంపుదల చేపట్టి మార్చి 2026లో పూర్తి చేసినట్లు చెప్పారు. దీని వల్ల ప్రాంత సౌందర్యం పెరగడంతో పాటు రహదారి భద్రత కూడా మెరుగుపడిందని తెలిపారు. పరిపాలన, కార్పొరేట్ సిఎస్ఆర్ సమన్వయం ద్వారా ఈ అభివృద్ధి సాధ్యమైందని సబ్ కలెక్టర్ పేర్కొన్నారు.

## రహస్య భేటీలు రేవంత్ రెడ్డికి వెన్నతో పెట్టిన విద్య



హైదరాబాద్ ఏడాది తర్వాత బయటికి వచ్చిన మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జగిత్యాల వేదికగా బీఆర్ఎస్ నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు హాజరైన వేళ ఆ పార్టీ కీలక నేత, మాజీ మంత్రి హరీష్ రావు హుటాహుటిన ఢిల్లీకి వెళ్లడం రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ వ్యవహారంపై నస్తూర్‌పల్లి సభలో మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర ఆరోపణలు గుప్పించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి తెలంగాణ హైకోర్టు తీర్పు నేపథ్యంలో బీజేపీ పెద్దల కాళ్లు పట్టుకుని లాబీయింగ్ చేసేందుకే హరీష్ రావు ఢిల్లీకి వెళ్లారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలోనే తాజాగా ఢిల్లీలో స్పందించిన హరీష్ రావు రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు. రేవంత్ రెడ్డికి అక్కసు, కడుపుమంట తప్ప మరేమీ లేవని హరీష్ రావు తీవ్ర విమర్శలు గుప్పించారు. తాను ఢిల్లీలో పర్యటించడంపై సీఎంవో నుంచి వస్తున్న వార్తలను హరీష్ రావు ఖండించారు. తన ఢిల్లీ టూర్‌పై వచ్చిన లీకులను హరీష్ రావు తీవ్రంగా కొట్టిపారేశారు. తన ఢిల్లీ పర్యటనలో ఎలాంటి రహస్యాలులేవని మండిపడ్డారు. ఎమ్మెల్యేల ఫిరాయింపుల కేసుకు సంబంధించి న్యాయ నిపుణులతో చర్చించేందుకే తాను ఢిల్లీకి వచ్చినట్లు తేల్చి చెప్పారు. తాను అందరూ చూస్తుండగానే శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి విమానం ఎక్కినట్లు స్పష్టం చేశారు. అంతే తప్ప దొంగచాటుగా వెళ్లలేదని తెలిపారు. ఇక బుధవారం రోజున సుప్రీంకోర్టులో ఓటుకు నోటు కేసు విచారణలో ఉందని అందులో బీఆర్ఎస్ పార్టీ ఇంప్లీడ్ అయిన విషయాన్ని హరీష్ రావు గుర్తు చేశారు. రహస్య భేటీలు కావడం తనకు అలవాటు లేదని రేవంత్ రెడ్డిపై హరీష్ రావు ఎదురుదాడి చేశారు. రాత్రి రాహుల్ గాంధీని కలిసిన రేవంత్ రెడ్డి తెల్లవారుజామునే కేంద్ర మంత్రులు, బీజేపీ, ఆర్ఎస్ఎస్

2లో..

# అజారుద్దీన్‌కు మంత్రి పదవి గండం

### - కేబినెట్ మళ్లీ సిఫారసు చేసినా గవర్నర్ ఆమోదిస్తారా.?



హైదరాబాద్ తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు అందరి దృష్టి లోక్‌భవన్ వైపే ఉంది. మంత్రి మహ్మద్ అజారుద్దీన్, ప్రొఫెసర్ కోదండరాంల ఎమ్మెల్సీ నామినేషన్ల ఫైల్ క్లియరెన్స్ కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా రంగంలోకి దిగారు. గవర్నర్ శివప్రతాప్ శుక్లాతో సీఎం ఆదివారం సమావేశం అయ్యారు. కానీ క్లారిటీ రాలేదు. దాంతో మరోసారి కేబినెట్ ద్వారా సిఫారసు చేయాలని అనుకుంటున్నారు.

**- అజహర్ మంత్రి పదవి గండం గట్టెక్కుతుందా.?**

తెలంగాణ కేబినెట్‌లో మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రిగా ఉన్న మహ్మద్ అజారుద్దీన్‌కు ఇప్పుడు సమయం చాలా తక్కువగా ఉంది. రాజ్యాంగ నిబంధనల ప్రకారం, మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ఆరు నెలల్లోపు శాసనసభ లేదా శాసనమండలిలో సభ్యత్వం పొందాల్సి ఉంటుంది. అజహర్ విషయంలో ఆ గడువు ఏప్రిల్ 30, 2026తో ముగియనుంది. అంటే పది రోజులు కూడా గడువు లేదు. ఎమ్మెల్సీగా ఖరారు కాకపోతే, మంత్రి పదవికి రాజీనామా చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఇది కేవలం అజహర్ వ్యక్తిగత సమస్య మాత్రమే కాదు, రేవంత్ రెడ్డి ప్రతిష్టకు కూడా ఒక సవాల్‌గా మారింది.

**- గవర్నర్‌తో భేటీ - రేవంత్ రెడ్డి వ్యూహం**

ఈ అంశంపై కొంతకాలంగా లోక్‌భవన్‌కు, ప్రభుత్వానికి మధ్య ఉన్న ప్రతిష్ఠంభనను తొలగించేందుకు రేవంత్ రెడ్డి సయోధ్య మార్గాన్ని ఎంచుకున్నారు. గవర్నర్‌తో జరిగిన భేటీలో ప్రొఫెసర్ కోదండరాం తెలంగాణ ఉద్యమ ప్రస్థానాన్ని, అజారుద్దీన్ విషయంలో ఉన్న రాజ్యాంగపరమైన అత్యవసర పరిస్థితిని సీఎం వివరించినట్లు తెలుస్తోంది. గతంలో గవర్నర్ కోటా నామినేషన్లపై కోర్టు కేసులు, సాంకేతిక అడ్డంకులు

2లో..

## కూటమి నేతల ప్రకటనలు సముచితంగా లేవు

**- చంద్రబాబుకు తెలంగాణ మంత్రి పొన్నం లేఖ**



హైదరాబాద్ ఆంధ్రప్రదేశ్ – తెలంగాణ రాష్ట్రాల విభజన అంశం మళ్ళీ తెరపైకి వచ్చింది. ఈ అంశానికి సంబంధించి తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ ఏపీ సీఎం చంద్రబాబుకి లేఖ రాశారు. రాష్ట్ర విభజనపై ఇటీవల కొందరు నేతలు చేస్తున్న వ్యాఖ్యలు రెండు రాష్ట్రాల మధ్య చిచ్చు పెట్టేలా ఉన్నాయని లేఖలో పొన్నం ఆందోళన వ్యక్తం చేశారు. విభజనను తప్పుబడుతూ టీడీపీ, బీజేపీ, జనసేన నేతలు చేస్తున్న ప్రకటనలు సముచితంగా లేవని... ఇవి ప్రజల మధ్య విద్వేషాలను రగిలించే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. ముఖ్యంగా, లోక్‌సభలో బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య రాష్ట్ర విభజనపై చేసిన వ్యాఖ్యలను పొన్నం ప్రభాకర్ తీవ్రంగా తప్పుబట్టారు. ఆ వ్యాఖ్యలను లోక్‌సభ రికార్డుల నుంచి తొలగించేలా

2లో..

## తెలంగాణలో యువత అంతా ఏమైంది.?

- 75 ఏళ్ల వ్యక్తి నవ యువకుడా? కేసీఆర్ సభపై కవిత సెటైర్లు
- యూత్ రాజకీయాల్లోకి రావాలంటూ జాగృతి అధ్యక్షురాలు పిలుపు
- తన పార్టీలో యువతకు ఉద్యమకారులకు పెద్దపీట వేస్తామని వ్యాఖ్య
- జీవన్ రెడ్డి చేరికపై కేసీఆర్ చేసిన వ్యాఖ్యలను తప్పుబట్టిన కవిత



హైదరాబాద్ తెలంగాణ రాజకీయాల్లో నూతన శకానికి నాంది పలుకుతూ ఈ నెల 25వ తేదీన కొత్త రాజకీయ పార్టీని ప్రకటించబోతున్నట్లు కల్వకుంట్ల కవిత వెల్లడించారు. బుధవారం జరిగిన ప్రెస్‌మీట్‌లో కీలక వ్యాఖ్యలు చేశారు. యువతకే పెద్ద పీట వేస్తామని ప్రకటించారు. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీలు ప్రజల సమస్యలను విస్మరించి కేవలం బల ప్రదర్శన కే పరిమితమయ్యాయని విమర్శించారు. కాంగ్రెస్ పిట్ట కథలు, బిఆర్ఎస్ ఉట్టి కథలు చెబుతూ ప్రజలను మోసం చేస్తున్నాయని, ప్రజల అసలైన వెతలను పట్టించుకునే నాథుడే కరువయ్యారని మండిపడ్డారు. ఈ నెల 25న రాష్ట్రవ్యాప్తంగా తరలివచ్చే కార్యకర్తలకు, వాహనాలకు ఎలాంటి ఆటంకాలు కలిగించవద్దని ఆమె పోలీసు యంత్రాంగాన్ని కోరారు. జగిత్యాల బిఆర్ఎస్ సభలో 75 ఏళ్ల జీవన్ రెడ్డిని పార్టీలోకి చేర్చుకుంటూ ఆయనకు వయసు తగ్గిందని వ్యాఖ్యానించడంపై కవిత ఘాటుగా స్పందించారు. 75 ఏళ్ల కురువృద్ధులే నవ యువకులైతే, వారే తెలంగాణకు దిక్కు అంటే.. మరి రాష్ట్రంలోని యువత పరిస్థితి ఏంటి? వారంతా చచ్చిపోయారా? అని ఆమె ప్రశ్నించారు. తెలంగాణలో యువతకు కొరత లేదని, కానీ పార్టీలు వారికి అవకాశాలు ఇవ్వడం లేదని ఆరోపించారు. తన కొత్త పార్టీలో యువ రక్తానికి ప్రాధాన్యత ఉంటుందని, రాజకీయాల్లో ఒక గొప్ప మార్పును తీసుకువస్తానని ఆమె ధీమా వ్యక్తం చేశారు.బీఆర్ఎస్ పార్టీలో మహిళలకు ఎప్పుడూ గౌరవం ఉండదని,

2లో..

## తెలంగాణలో ఉద్యోగుల బదిలీలకు గ్రీన్‌సిగ్నల్

### - ఒకేచోట 3 ఏళ్లు పనిచేసిన వారికి ట్రాన్స్‌ఫర్లు

హైదరాబాద్ తెలంగాణలో బదిలీల కోసం చాలా కాలం నుంచి వేచి చూస్తున్న ఉద్యోగులకు రేవంత్ రెడ్డి సర్కార్ తీపి కబురు అందించింది. ఉద్యోగుల బదిలీలపై ఇప్పటివరకు ఉన్న నిషేధాన్ని ఎత్తివేస్తూ తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దీంతో ఉద్యోగుల బదిలీలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జీవో విడుదల చేశారు. మే 1వ తేదీ నుంచి 31వ తేదీ వరకు రాష్ట్రంలోని అర్హులైన ఉద్యోగుల ట్రాన్స్‌ఫర్లకు అనుమతులు కల్పించింది. 3 ఏళ్లుగా ఒకే చోట పనిచేస్తున్న ఉద్యోగుల బదిలీలకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసింది. తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త చెప్పింది. ప్రభుత్వ ఉద్యోగుల బదిలీలపై నిషేధం

2లో..






## కేరళ బాణసంచా ఫ్యాక్టరీలో పేలుడు

- 13 మంది సజీవదహనం, 40 మందికి గాయాలు
- మృతుల కుటుంబాలకు రూ. 2 లక్షల పరిహారం ప్రకటించిన ప్రధాని
- గాయపడిన వారికి రూ. 50,000 ఆర్థిక సహాయం

2లో..



## పెండింగ్‌లో ఉన్న ఉపాధి హామీ కార్మికుల

# డబ్బులను వెంటనే చెల్లించాలి

**- కొమురవెల్లి ఎంపీడీవో ఆఫీస్ ముందు ధర్నా - ఎంపిడిఓ కు మెమోరండం ఇవ్వడం జరిగింది**



**కొమురవెల్లి (తెలంగాణ వాణి ప్రతినిధి)** ఉపాధి హామీ కార్మికులకు 200 రోజులు పని దినాలు కల్పించాలి రోజు కూలీ కొలతలతో సంబంధం లేకుండా 600 రూపాయలు ఇవ్వాలని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలనీ ఉపాధి హామీ కార్మికులకు మూడు నెలల నుండి ఉపాధి హామీ డబ్బులు పడటం లేదు బిజెపి గవర్నమెంట్ కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధి హామీ కార్మికుల పో ట్టుకొట్టే విధంగా కొత్త విధానాలను అమలు చేస్తూ ఉపాధి హామీ కార్మికులకు ఇబ్బంది పెట్టే విధంగా ఉంది రెండు పూటలా ఫోటో క్యాప్షులను రద్దుచేసి పాత పద్ధతిలోనే ఉపాధి హామీ పనిని కొనసాగించాలి గతంలో ఉపాధి పని చేసేటప్పుడు ప్లే స్లిప్పులు ఇచ్చేవారు ఇప్పుడు ఇవ్వడం లేదు గతంలో ఉపాధి పని చేసే దగ్గర సపరేట్ వాటర్ మేనులను పెట్టేవారు ఇప్పుడు పెట్టడం లేదు ఉపాధి హామీ కార్మికులు పని దూరం ఉన్నప్పుడు గ్రామపంచాయతీ వాహనం ద్వారా పని ప్రదేశానికి తీసుకెళ్లాలని గడ్డపార పట్టి తవ్వేవారికి అదనంగా డబ్బులు ఇచ్చేవారు ఇపుడు ఇవ్వడం లేదు గడ్డపార సనా పెట్టడానికి కూడా డబ్బులు ఇవ్వడం లేదు కనుక పైన ఉన్నవి అని యాదవిద్దిగా కొనసాగించాలని లేదంటే జిల్లాలో ఉన్న ఉపాధి కార్మికులను అందరిని ఏకంచేసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలోతెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కనుగుల రాజు నాయకులు తేలు ఇస్తారి పాకనాటి బాలు తాడూరి లింగయ్య గుజ్జు రాజ ఏల్లయ్య తాడూరి బాలయ్య పాకనాటి లింగం తాలూరి లతా గుజు స్వరూప తాడూరీ సిద్ధవ్వ పాకనాటి స్వరూప తాడూరి కిష్టవ్వ తాడూరి సుగుణ తాడూరి బల్లవ్వ తాడూరి వజ్రమ్మ తాడూరి కనకవ్వ తదితరులు పాల్గొన్నారు

# రొయ్యూర్యురులో ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభం

**- నిరుపేద ప్రజల కల సాకారం చేస్తున్న ప్రభుత్వం**

**- ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభిస్తున్న సర్పంచు అర్జున్**



**ఏటూరునాగారం, ఏప్రిల్21 (తెలంగాణ వాణి)** ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం రొయ్యూర్యు గ్రామపంచాయతీలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కావడంతో లబ్ధిదారులు తమ ఇండ్ల నిర్మాణాన్ని పూర్తి చేసి మంగళవారం ఘనంగా గృహ ప్రవేశాలు రొయ్యూర్యు గ్రామపంచాయతీ సర్పంచ్ కావిరి అర్జున్ ఆధ్వర్యంలో కొత్తగా నిర్మించిన ఇండ్లలో పాలు పొంగించుకుని, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ తమకు సొంత ఇల్లు నిర్మాణం ఒక కలగా ఉండేదని,అది నేడు ఇంటి నిర్మాణం పూర్తి చేయడంతో కల సాకారం కావడం ఆనందం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి గూడు-నీడ కల్పించిన మంత్రి ధనసరి అనసూయ (డాక్టర్ సీతక్క)కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. "పేదల కలలను నిజం చేసింది కాంగ్రెస్ పార్టీ" అంటూ గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మ డైరెక్టర్ సోదరి రామయ్య, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి కొండగొర్ల పోచయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ డోంగిరి మధుబాబు పాల్గొన్నారు. అలాగే వార్డు సభ్యులు గజ్జల అంకుల్, సోదరి దుర్గారావు, జిమిడా రవి, జోడే నర్సయ్య, పగిడి నర్సయ్య, కారోబార్ శంకర్, ఆకుదారి రమేష్, డోంగిరి రాంబాబు, గట్టయ్య, వరలక్ష్మి . ఇంటి యజమాని తల్లాడి పగిడయ్య కమల తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమం గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణంలో జరిగి, స్థానిక ప్రజల నుంచి మంచి స్పందన పొందింది.

## అఖిలభారత వడ్డెర సంక్షేమ సంఘం

# సమావేశంలో శ్రీ శ్రీ శ్రీ జగద్గురు



**నకిరేకల్ : ఏప్రిల్ 21 ( తెలంగాణ వాణి )** అఖిలభారత వడ్డెర సంక్షేమ సంఘం ముఖ్య నాయకుల సమావేశం నల్గొండలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర రోడ్లుడ భవనాలు మరియు సినిమాటోగ్రఫీ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, చిన్న జీయర్ స్వామీజీగా శ్రీ శ్రీ శ్రీ జగద్గురు ఇమ్మడి సిద్ధ రామేశ్వర స్వామిజి ( కర్ణాటక), ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం సమావేశంలో తెలంగాణ రాష్ట్ర వడ్డెర మేలుకొలుపు సంఘం అధ్యక్షులు మరియు ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు ఆలకుంట్ల బాలకృష్ణ, జిల్లా ఐఎన్టియుసి నాయకులు, కొడిదల రాజు, గోగుల మహేష్, గొలుసు మహేష్, శివరాత్రి గోపి మరియు తదితరులు ఈ కార్యక్రమంలో కుల సమస్యల గురించి లెటర్ ఇవ్వడం జరిగింది.

## మొగుళ్ళపల్లి పోలీస్ స్టేషన్‌ను

# వార్షిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

మొగుళ్ళపల్లి ఏప్రిల్ 21 (తెలంగాణ వాణి) మొగుళ్లపల్లి పోలీస్ స్టేషన్ ను భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరి శెట్టి సంకీర్త ఐపీఎస్ మంగళవారం వార్షిక తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్లో తనకి నిర్వహించారు. జిల్లా పోలీసులలో పోలీసు వ్యవస్థ పనితీరు ప్రజలకు అందుతున్న సేవలపై ప్రత్యక్ష అవగాహన పొందడం ఈ తనిఖీ ఉద్దేశమని వారు తెలిపారు. ఈ సందర్భంగా వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం పోలీస్ స్టేషన్ ప్రాంగణం పరిశుభ్రత పరిసరాల నిర్వహణ రికార్డుల నిర్వహణ విధానం సిబ్బంది వివిధ నిర్వహణల సమగ్రంగా పరిశీలించారు. అలాగే పోలీస్ స్టేషన్లో నమోదైన కేసుల దర్యాప్తు పురోగతి పెండింగ్ కేసుల పరిష్కారం పై సమీక్ష నిర్వహించారు. పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రజలకు స్నేహపూర్వక వాతావరణం కల్పిస్తూ వారి సమస్యలను వేగవంతంగా పారదర్శకంగా పరిష్కరించే విధంగా సేవలు అందించాలని సిబ్బందికి ఆదేశించారు ప్రజల్లో పోలీస్ శాఖ పై విశ్వాసం పెంపొందించడం ప్రధాన లక్ష్యమని ఎస్పీ కోరారు. ఈ కార్యక్రమంలో చిట్యాల సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లేష్ యాదవ్, మొగుళ్లపల్లి ఎస్సై ముప్పు సురేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బిజెపి మండలాల అధ్యక్షులతో

# ప్రశిక్షణ నిర్వహణపై సమావేశం

**- బిజెపి రాష్ట్ర నాయకులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి**



**హుస్నాబాద్ ఏప్రిల్ 21 (తెలంగాణ వాణి ఆర్ సి)** పండిట్ దిన్ దాయల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ తరగతులు జాతీయ పార్టీ నాయకత్వం ఈనెల 30.లోపుగా పూర్తిచేయాలని ఆదేశించిన నేపథ్యంలో మండలాల వారీగా నిర్వహిస్తే సమయం సరిపడే అవకాశం లేనందున మరోసారి సమావేశం అయి ఒకెచోట అన్ని మండలాల ప్రశిక్షణ తరగతులు నిర్వహించడం జరుగు తుందని బిజెపి రాష్ట్ర నాయకులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి తెలిపారు.ఈ ప్రశిక్షణ తరగతులకు ఆహ్వానితులు బిజెపి పోలింగ్ బూత్ అధ్యక్షులు, ప్రధానకార్యదర్శి బి ఎల్ ఏ 2, బిజెపి పార్టీ సర్పంచ్ లు, ఉపసర్పంచ్ లు,వార్డు మెంబర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, బిజెపి పార్టీ తరుపున పోటీచేసిన అభ్యర్థులు,మండల పార్టీ కమిటీ,శక్తికేంద్రాల ఇంచార్జిలు,మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి పార్టీ మరియు మోర్చాల కమిటీ బాధ్యతల్లో ఉన్న ప్రస్తుత, మాజీ నాయకులు హాజరయ్యే విధంగా ప్రతిఒక్కరికి సమాచారం ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు మీ మీ మండలాల్లో ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేసుకొని ప్రశిక్షణ తరగతులకు వచ్చే ఆహ్వానితులకు సమాచారం ఇచ్చి ఈ నెల 28 సాయంత్రం 4.గంటలకు కొత్తకొండ ప్రశిక్షణ ప్రాంగణానికి వచ్చే కార్యకర్త తనకు సంబంధించిన వేసుకునే బట్టలు పడుకోవడానికి ఓ దుప్పటి వెంట తెచ్చుకొని ఈ నెల 29 సాయంత్రం 5.గంటలకు ప్రశిక్షణ తరగతులు ముగింపు అయ్యేవరకు ప్రతి కార్యకర్త సమావేశంలో ఉండేవిధంగా వారందరికీ సమాచారం తెలియజేసి విజయవంతం చేయవలసిన బాధ్యత మండలాల పార్టీ అధ్యక్షులదని,అలాగే ప్రశిక్షణ తరగతులకు రెండు రోజుల పాటు హాజరై శిక్షణ పొందేవారే అసలుసిసలైన కాషాయ హార్డ్ కోర్ కార్యకర్త అవుతారని,ప్రశిక్షణ లో హాజరై పాల్గొనే ప్రతి కార్యకర్త పేరు జాతీయ పార్టీకి వెళ్తుంది కాబట్టి సమావేశం ఆహ్వానితులు ఎన్ని పనులు ఉన్న తప్పకుండా హాజరుకావాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, ప్రశిక్షణ బాధ్యులు ఖమ్మం వేంకటేశం, హుస్నాబాద్, అక్కనపేట, కోహెడ, చిగురుమామిడి, ఎల్కతుర్తి, బిందెవరపల్లి మండలాల బిజెపి అధ్యక్షులు బుక్యా సంపత్ నాయక్, రామంచ మహేందర్ రెడ్డి, జాలిగం రమేష్, పోలోజు సంతోష్, దంచనాల శ్రీనివాస్, మంతుర్తి శ్రీకాంత్ యాదవ్, శ్రీరామోజు శ్రీనివాస్, నాయకులు రాయికంటి చందు,అచ్చ రవీందర్, తగురపు లక్ష్మణ్,దొంగల వేణు, మ్యాకాల సురేందర్ రెడ్డి, పకీడే సంపత్, రాగుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పాండురంగ స్వామి దేవాలయానికి భూమి పూజ



సంగారెడ్డి ,నారాయణఖేడ్,: ఏప్రిల్ 21 (తెలంగాణ వాణి ప్రతినిధి )సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండల పరిధిలోని సంజీవన్ రావ్ పేట్ గ్రామంలో పాండురంగ స్వామి దేవాలయానికి గ్రామ పెద్దలు భూమి పూజ చేశారు, ఈ కార్యక్రమంలో , పురోహితులు జోషి నాగనాథ్ పంతులు సర్పంచ్ పోశెట్టి జ్యోతి భూపాల్,గ్రామ పెద్దలు మాణిక్ గౌడ్, కమ్మరి నర్సింలు, బక్షి శంకర్ రావ్, ఉపసర్పంచ్ భూమయ్య, సాయిలు , అంజయ్య మల్లయ్య ,దస్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కేరళ బాణసంచా ఫ్యాక్టరీలో పేలుడు

తిరువనంతపురం కేరళలోని ఓ బాణా సంచా తయారీ కేంద్రంలో భారీ పేలుడు సంభవించింది. త్రిస్సూర్ జిల్లా ముండతికోడ్‌లో జరిగిన ఈ ప్రమాదంలో కనీసం ఆరుగురు కార్మికులు ఘటనా స్థలిలోనే సజీవదహనమయ్యారు. ఆసుపత్రిలో చికిత్స పొందూ మరో ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. ప్రమాదంలో మరో 40 మందికిపైగా గాయపడ్డారు. వీరిలో ఎనిమిది మంది పరిస్థితి విషమంగా ఉన్నట్టు వైద్యులు తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం 3.30 గంటల ప్రాంతంలో ఈ పేలుడు జరిగినట్టు అధికారులు తెలిపారు. త్రిస్సూర్‌లో జరిగే తిరువంబాడి పూరం ఉత్సవాల కోసం బాణసంచాను సిద్ధం చేస్తుండగా ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. పేలుడు శబ్దానికి చుట్టుపక్కల ప్రాంతాల వారు భూకంపం వచ్చిందేమోనని ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. ఘటనా స్థలిలో శరీర భాగాలు చెల్లాచెదురుగా పడి, భీతావాహ వాతావరణం నెలకుంది. ఈ దుర్ఘటనపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపిన ప్రధాని, వారికి అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ప్రధాని జాతీయ సహాయ నిధి (పీఎంఎన్‌ఆర్‌ఎఫ్) నుంచి మృతుల కుటుంబాలకు రూ. 2 లక్షల చొప్పున, గాయపడిన వారికి రూ. 50,000 చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. ప్రమాద సమయానికి అక్కడ సుమారు 50 మంది కార్మికులు ఉన్నట్టు భావిస్తున్నారు. ఘటన గురించి సమాచారం అందగానే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను చికిత్స కోసం అంబులెన్సుల్లో ఆసుపత్రికి తరలించారు. అగ్నిమాపక శకటాలతో మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. దాదాపు రెండు ఎకరాల పొలంలో షెడ్డు వేసి బాణసంచాను నిల్వ ఉంచారు. ఘటనపై కేరళ ఆరోగ్య శాఖ మంత్రి వీణా జార్జ్ స్పందించారు. గాయపడినవారికి మెరుగైన వైద్యం అందించాలని, మెడికల్ కాలేజీలో అవసరమైన ఏర్పాట్లు చేయాలని, ఘటనా స్థలానికి అదనపు అంబులెన్సులను పంపాలని మంత్రి ఆదేశించారు. భారీ ఎత్తున మంటలు వ్యాపించడంతో సహాయక చర్యలకు ఆటంకంగా మారింది. ఆ ప్రాంతంగా పొగలు వ్యాపించడంతో రెస్క్యూ సిబ్బంది.. ఆ ప్రదేశానికి చేరుకోడానికి తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఇదిలా ఉండగా, దీనికి రెండు రోజుల ముందే తమిళనాడులోని విరుద్‌నగర్‌లో బాణా సంచా తయారీ కేంద్రంలో భారీ పేలుడు సంభవించి, 25 మంది ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో పదుల సంఖ్యలో గాయపడ్డారు. కట్టనార్‌పట్టిలోని ముత్తుమనిక్కం అనే వ్యక్తికి చెందిన 'వనజ' బాణసంచా కర్మాగారంలో ఈ పేలుడు సంభవించింది. ఇటీవలి సంవత్సరాలలో ఈ ప్రాంతంలో జరిగిన అత్యంత ఘోరమైన విపత్తులలో ఈ ప్రమాదం ఒకటి. వాచకరపట్టి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉండే ఈ తయారీ యూనిట్‌కు నాగ్‌పూర్‌లోని పెట్రోలియం అండ్ ఎక్స్‌ప్లోజివ్స్ సేఫ్టీ ఆర్గనైజేషన్ (పేసో) నుంచి లైసెన్స్ ఉన్నట్లు సమాచారం. త్రిసూర్ ఘటనపై ప్రభుత్వం దర్యాప్తునకు ఆదేశించింది. ఎవరైనా ఉద్దేశపూర్వకంగా చేశారా? ప్రమాదవశాత్తూ జరిగిందా? అనేది తెలియాల్సి ఉంది. విచారణలో వాస్తవం ఏంటి? అనేది బయటపడుతుంది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదుచేసి, దర్యాప్తు చేపట్టారు.

## కూటమి నేతల ప్రకటనలు సముచితంగా లేవు

చంద్రబాబు చొరవ తీసుకోవాలని, ఈ మేరకు స్పీకర్‌కు లేఖ రాయాలని కోరారు. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వంలో కీలక భాగస్వామిగా ఉన్న చంద్రబాబు, తన మిత్రపక్ష నేతలకు సర్దిచెప్పి ఇలాంటి సున్నితమైన అంశాలపై బాధ్యతాయుతంగా వ్యవహరించేలా చూడాలని అన్నారు. రాష్ట్రం విడిపోయి దశాబ్ద కాలం గడిచినా, ఇంకా పాత గాయాలను రేపేలా మాట్లాడటం వల్ల ఎవరికీ ప్రయోజనం లేదని మంత్రి స్పష్టం చేశారు. "రెండు రాష్ట్రాలు పాత విభేదాలను పక్కనపెట్టి, పరస్పర సహకారంతో అభివృద్ధి పథంలో సాగడం తక్షణ అవసరం" అని ఆయన తన లేఖలో పేర్కొన్నారు. చంద్రబాబు తన వినతిని అర్థం చేసుకుని, సానుకూలంగా స్పందిస్తారని ఆశిస్తున్నట్లు పొన్నం ప్రభాకర్ తెలిపారు.

## తెలంగాణలో యువత అంతా ఏమైంది.?

వేయి ఏళ్లయినా ఆ పార్టీ తీరు మారదని కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల్లో ఓటమికి ప్రజలను బ్లేమ్ చేయడం కేసీఆర్ అహంకారానికి నిదర్శనమని విమర్శించారు. తెలంగాణ ఉద్యమకారులను విస్మరించడమే కాకుండా, వారు భిక్షాటన చేస్తారంటూ అవమానకరంగా మాట్లాడటం సరికాదన్నారు. మహిళా బిల్లు, డీలిమిటేషన్ వంటి కీలక అంశాలపై బీఆర్ఎస్ సభలో ఒక్క మాట కూడా మాట్లాడకపోవడం ఆ పార్టీ ద్వంద్వ విధానాలకు నిదర్శనమని ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరును కూడా కవిత తీవ్రంగా తప్పుబట్టారు. తెలంగాణలో ప్రతిపక్షం లేకుండా చేయడానికి రేవంత్ రెడ్డి ఎవరని ప్రశ్నించారు. వచ్చే పదేళ్ల పాటు తానే సీఎంనని చెప్పుకోవడం ప్రజలను కించపరచడమేనని, ఆ విషయాన్ని ప్రజలే ఓటు ద్వారా నిర్ణయిస్తారని గుర్తు చేశారు. కోర్టు తీర్పులను ప్రభావితం చేసేలా సీఎం మాట్లాడటం రాజ్యాంగ విరుద్ధమని ఆక్షేపించారు. రేవంత్ రెడ్డి లోపాయికారీగా గుంట నక్క లతో డీల్స్ మాట్లాడుతున్నారని, తెలంగాణ ప్రయోజనాలను పణంగా పెడుతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో నెలకొన్న నీటి ఎద్దడి, కరెంట్ కోతలు, ఆర్టీసీ కార్మికుల సమస్యలపై ప్రభుత్వం ఉదాసీనంగా ఉందని కవిత మండిపడ్డారు. ఆర్టీసీని ప్రైవేటు పరం చేసే కుట్ర జరుగుతోందని, తక్షణమే ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని డిమాండ్ చేశారు. సమ్మె చేస్తున్న కార్మికులకు తన సంపూర్ణ మద్దతు ప్రకటించిన ఆమె, ఆర్టిజన్లను బెదిరించి సమ్మె విరమింపజేయడం దారుణమన్నారు. ఒక ఆడబిడ్డగా, కొత్త తరహా రాజకీయాలతో ప్రజల సెంట్రిక్ ఎజెండాతో ముందుకు వస్తున్నానని, తనను ఆశీర్వదించాలని తెలంగాణ ప్రజలకు కవిత విజ్ఞప్తి చేశారు.

## తెలంగాణలో ఉద్యోగుల బదిలీలకు గ్రీన్‌సిగ్నల్

ఎత్తివేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో, ప్రభుత్వోద్యోగుల బదిలీలకు లైన్ క్లియర్ అయ్యింది. ఈ క్రమంలో మే ఒకటో తేదీ నుంచి 31 వరకు ఉద్యోగుల బదిలీకి అనుమతి ఇచ్చింది. ఒకేచోట మూడేళ్లు దాటిన వారు బదిలీ కావడానికి అనుమతిని మంజూరు చేసింది. కాగా, రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగుల సాధారణ బదిలీల ప్రక్రియపై సర్కారు కీలక నిర్ణయం తీసుకుంది. గత కొంత కాలంగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల బదిలీల ఫైల్‌పై తాజాగా సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించడంతో అధికారిక ఉత్తర్వులు వెల్లడి అయ్యాయి. చివరిసారిగా 2024లో ప్రభుత్వ ఉద్యోగుల బదిలీలు జరిగాయి. అదే సమయంలో ఒకేచోట 4 ఏళ్లు పని చేసిన ఉద్యోగులను తప్పనిసరిగా ట్రాన్స్‌ఫర్ చేయనున్నారు. అయితే గరిష్ఠంగా 40 శాతం మంది ఉద్యోగులను మాత్రమే బదిలీ చేయనున్నారు. ఇక సచి?ఫ్జ్, మెడికల్, డిసెబిలిటీ ఉన్నవారికి ఈ బదిలీల్లో ప్రాధాన్యత కల్పించనున్నట్లు జీవోలో ప్రభుత్వం పేర్కొంది.

## అజారుద్దీన్‌కు మంత్రి పదవి గండం

ఉన్నాయని ఇప్పుడు సుప్రీంకోర్టు నుండి కూడా సానుకూల సంకేతాలు ఉన్నాయని గవర్నర్‌కు తెలియజేశారు. రాజ్‌భవన్‌తో ఘర్షణ కంటే చర్చల ద్వారానే పనులు పూర్తి చేసుకోవాలనేది రేవంత్ మార్క్ వ్యూహంగా కనిపిస్తోంది.

**- మళ్లీ కేబినెట్ ద్వారా సిఫారసు చేసేందుకు రెడీ**

గతంలో సిఫారసు చేసినప్పుడు ప్రస్తుత గవర్నర్ లేరు. పాత గవర్నర్ ఉన్నప్పుడు కేబినెట్ చేసిన సిఫారసులు కొత్త గవర్నర్ ఆమోదిస్తారో లేదో క్లారిటీ లేదు. అందుకే సీఎం రేవంత్ మళ్లీ కేబినెట్ భేటీ ఏర్పాటు చేసి మరోసారి సిఫారసు చేయాలని అనుకుంటున్నారు. అప్పుడు గవర్నర్ నిర్ణయం తీసుకుంటారని అనుకుంటున్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల సమయంలో మైనారిటీ నేతగా అజారుద్దీన్‌ను కేబినెట్‌లోకి తీసుకోవడం ద్వారా రేవంత్ రెడ్డి ఒక పెద్ద రాజకీయ సందేశాన్ని ఇచ్చారు. ఇప్పుడు ఆయన పదవిని కాపాడలేకపోతే, అది ప్రభుత్వంపై, ముఖ్యంగా సీఎం నాయకత్వంపై ప్రతికూల ప్రభావం చూపుతుంది.

**- రేవంత్ వద్ద ప్లాన్ బీ ఉందా?**

గవర్నర్ క్లియరెన్స్ రాకపోతే ప్లాన్-బి గా అజహర్‌ను మరోసారి మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయించడం లేదా హైకోర్టును ఆశ్రయించడం వంటి ఇతర ప్రత్యామ్నాయాలను కూడా ప్రభుత్వం సిద్ధం చేసుకున్నట్లు సమాచారం. అయితే, గవర్నర్ ఈ వారంలోనే సానుకూల నిర్ణయం తీసుకుంటారని రేవంత్ ధీమాగా ఉన్నారు. ఈ వారం ముగిసేలోపు ఎమ్మెల్సీ విషయంలో స్పష్టత వస్తే రేవంత్ రెడ్డి రాజకీయంగా మరో విజయం సాధించినట్లవుతుంది. ఒకవేళ జాప్యం జరిగితే, ఏప్రిల్ 30 లోపు అజహర్ రాజీనామా చేయాల్సి రావడం ప్రతిపక్షాలకు ఒక బలమైన అస్త్రంగా మారుతుంది. అజహర్ మంత్రి పదవిని కాపాడటం ద్వారా తన పట్టును నిరూపించుకోవాలని చూస్తున్న రేవంత్ రెడ్డి, గవర్నర్ కోటా ఫైల్ పై సంతకం చేయించడంలో ఎంతవరకు సఫలమవుతారో చూడాలి.

## రహస్య భేటీలు రేవంత్ రెడ్డికి వెన్నతో పెట్టిన విద్య

నేతలను కలిశారని గుర్తు చేశారు. ఇలా రహస్య భేటీలు చేయడం రేవంత్ రెడ్డికి వెన్నతో పెట్టిన విద్య అని హరీష్ రావు విమర్శలు గుప్పించారు. తన పర్యటనలపై పనిలేని వారే అసత్యాలు ప్రచారం చేస్తున్నారని హరీష్ రావు ఆరోపించారు. ఇక జగిత్యాల, నస్తుర్‌పల్లిలో మాజీ సీఎం, సీఎం సభలపై స్పందించిన హరీష్ రావు కేసీఆర్ మాట్లాడే సమయానికే మాట్లాడడం వల్ల రేవంత్ రెడ్డి స్థాయి ఏంటో ప్రజలకు అర్థమైందని ఎద్దేవా చేశారు. కేసీఆర్ ప్రసంగాన్ని 36 లక్షల మంది చూస్తే రేవంత్ రెడ్డి ప్రసంగాన్ని 4 లక్షల మంది చూశారంటే అది 10 శాతం కూడా కాదని హరీష్ రావు పేర్కొన్నారు.

## పైడిమడుగులో చత్రపతి శివాజీ విగ్రహావిష్కరణ



జగిత్యాల: ఏప్రిల్ 21 (తెలంగాణ వాణి ప్రతినిధి) కోరుట్ల మండలం పైడిమడుగు గ్రామంలో శ్రీశ్రీశ్రీ చత్రపతి శివాజీ, వివేకానందుడు, ఒడ్డెర ఓబన్న విగ్రహాలను ఆవిష్కరించారు. పండగ వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమాల అనంతరం అక్షయ తృతీయను పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించగా, కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గోల్కొండ నాగరాజు, విశిష్ట అతిథులు శ్రీశ్రీశ్రీ జగదీశ్వరానందగిరి స్వామి, బోధన్ కు చెందిన సింధు దీదీ లు పాల్గొని గోమాత పూజ, హిందూ సమ్మేళనాన్ని నిర్వహించారు.రాష్ట్రీయ శివాజి సేన కమిటి, యువజన సంఘాలు, మహిళా సంఘాలు, కుల సంఘాలు, పైడిమడుగు గ్రామ ప్రజల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అనంతరం పెద్ద ఎత్తున అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు.

## భైంసాలో శివాజీ విగ్రహానికి విరాళాల వెల్లువ



నిర్మల్–భైంసా:ఏప్రిల్ 21(తెలంగాణ వాణి ప్రతినిధి) నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న ఛత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహానికి విరాళాలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలో భైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ షిందే ఆనంద్ రావు పాటిల్ రూ. 51,000లను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా విగ్రహ ఏర్పాటు కమిటీ సభ్యులు ఆనంద్ రావు పాటిల్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. సమాజ సేవా కార్యక్రమాల్లో ఆయన చూపుతున్న చొరవ అభినందనీయమని కొనియాడారు.

## బస్సు ఢీకొని వ్యక్తి మృతి



ఎల్లారెడ్డి (తెలంగాణ వాణి ప్రతినిధి) ఎల్లారెడ్డి పట్టణానికి చెందిన ఏమిలి అరుణ్ (45) అనే వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఘటన మంగళవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే, అరుణ్ పండ్లు కొనుగోలు చేయడానికి ఎల్లారెడ్డి బస్టాండ్‌కు నడుచుకుంటూ వెళ్లి, తిరిగి బయటకు వస్తున్న సమయంలో కామారెడ్డి నుండి వచ్చిన ఆర్టీసీ బస్సు అతడిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అరుణ్ తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే స్థానికులు స్పందించి అతడిని ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఎస్వీ హాస్పిటల్‌కు తరలించగా, చికిత్స పొందుతూ అరుణ్ మృతి చెందాడు.మృతుడి తల్లి సురేఖ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### ప్రమాదంలో గాయపడిన మాజీ సర్పంచ్‌ను

## పరామర్శించిన వైద్యాధికారి



నిర్మల్–ముధోల్: ఏప్రిల్ 21 (తెలంగాణ వాణి ప్రతినిధి) ఇటీవల జరిగిన ప్రమాదంలో గాయపడిన నిర్మల్ జిల్లా ముధోల్ గ్రామ మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌ను ముధోల్ ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ అనిల్ కుమార్ ఈ రోజు పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని, అవసరమైన వైద్య సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ధైర్యం చెప్పారు.

## తలసేమియా వ్యాది పై అవగాహన కల్పించాలి



మందమర్రి టౌన్ ఏప్రిల్ 21( తెలంగాణ వాణి విలేకరి ) ప్రపంచ తలసేమియా దినోత్సవం సందర్భంగా తలసేమియా వ్యాధి పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తలసేమియా వెల్ఫర్ సొసైటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసర్ల శ్రీనివాస్ మంగళ వారం ఒక ప్రకటనలో కోరారు.మే 8 ప్రపంచ తలసేమియా దినోత్స వాన్ని పురస్కరించుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా విస్తృత స్థాయిలో అవగాహన సదస్సులు, కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలోని ఆదివాసి, గిరిజన ప్రాంతా లలో తలసేమియా వ్యాధి రోజు రోజుకు పెరుగుతు న్నందున దీనిని అరికట్ట డం అత్యవసరమని, ఈ వ్యాధి నియంత్రణలో ప్రభుత్వాల పాత్ర కీలక మని, తక్షణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని అన్నారు.గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో ప్రజల్లో ఎయిడ్స్ ప్రచారం తరహాలో పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.

## బాసరలో శంకర జయంతి వేడుకలు




**నిర్మల్ - బాసర: ఏప్రిల్ 21 (తెలంగాణ వాణి ప్రతినిధి)** నిర్మల్ జిల్లా బాసరలోని శ్రీ జ్ఞాన సరస్వతి ఆలయంలో శ్రీ శ్రీ శ్రీ జగద్గురు ఆదిశంకరాచార్య జయంతి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయం భక్తులతో కిటకిటలాడింది.ఉదయం నుంచే అర్చకులు వేదమంత్రాల నడుమ అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో విజయ రామారావు,ఏఈఓ గంగ శ్రీనివాస్,పీఆర్ఓ రాజేందర్, ప్రధాన అర్చకులు సంజీవ్,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఒక ఎకరానికి 20 క్వింటాళ్ల జొన్నలు కొనుగోలు చేయండి

- జొన్నల కొనుగోలు సెంటర్లు పెంచండి

- జిల్లా ఇన్చార్జ్ మంత్రికి విన్నవించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి



**బోథ్, ఏప్రిల్ 21(తెలంగాణా వాణి ప్రతినిధి):** అదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా తెల్ల జొన్నలు విస్తారంగా సాగు చేసిన నేపథ్యంలో అంచనాలకు మించి దిగుబడి వచ్చిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒక ఎకరానికి 20 క్వింటాళ్ల వరకు కొనుగోలు చేయాలని, రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోలు కేంద్రాలను పెంచాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి శ్రీ జూపల్లి కృష్ణారావు ని కోరడం జరిగింది.వెంటనే స్పందించిన జిల్లా ఇన్చార్జ్ మంత్రి ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ కి కొనుగోలు సెంటర్ల పెంపుకై ఆదేశాలు జారీ చేస్తూ, ఒక ఎకరానికి 20 క్వింటాళ్లు తీసుకునే విషయం రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి, ఆర్థిక మంత్రి మరియుముఖ్యమంత్రి గారితో మాట్లాడి పోయిన సంవత్సరాని కంటే ఎక్కువ కొనుగోలు చేసే విధంగా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

## ప్రజల భాగస్వామ్యంతో ప్రజాపాలన

-ప్రగతి ప్రణాళిక' విజయవంతం

- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్




నిర్మల్, ఏప్రిల్:21(తెలంగాణ వాణి ప్రతినిధి)నిర్మల్ జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక' కార్యక్రమాలు ప్రజల భాగస్వామ్యంతో విజయవంతంగా కొనసాగుతున్నాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు.మంగళవారం సాయంత్రం కలెక్టరేట్‌లో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, 99 రోజుల ప్రత్యేక ప్రణాళిక కార్యక్రమం జిల్లాలో సమర్థవంతంగా అమలవుతోందన్నారు. వివిధ శాఖల అధికారులు తమ తమ విభాగాల పరిధిలో చేపట్టిన పనుల వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారని చెప్పారు.గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పంచాయతీ, మున్సిపల్ శాఖల ఆధ్వర్యంలో విస్తృతంగా పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించామని, ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నామని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ ద్వారా ప్రత్యేక ఆరోగ్య శిబిరాలు నిర్వహించి ప్రజలకు వైద్య సేవలు అందించామన్నారు. రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించేందుకు నిర్వహించిన 'అరైవ్ అలైవ్' వారోత్సవాలు కూడా విజయవంతంగా సాగాయని పేర్కొన్నారు. నిర్దేశిత ప్రణాళిక ప్రకారం అన్ని కార్యక్రమాలను సమయానికి పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇప్పటివరకు నిర్వహించిన అన్ని కార్యక్రమాల్లో ప్రజలు, ప్రజాప్రతినిధులు భారీగా పాల్గొనడం సంతోషకరమని, రానున్న రోజుల్లో కూడా ఇదే ఉత్సాహంతో 99 రోజుల ప్రత్యేక ప్రణాళికను విజయవంతంగా పూర్తి చేస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.వెంకటేశ్వర్లు, డిపిఆర్ఓ విష్ణు వర్ధన్, డీపీఓ శ్రీనివాస్, ఆర్టిఓ ర్గాప్రసాద్, వైద్య శాఖ అధికారి సౌమ్య, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

### ఓటరు జాబితా సవరణ ప్రక్రియను

## పారదర్శకంగా నిర్వహించాలి

- జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్



**జగిత్యాల: ఏప్రిల్ 21 (తెలంగాణ వాణి ప్రతినిధి)** ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం పురోగతిపై జగిత్యాల ఆర్డీవో కార్యాలయంలో మంగళవారం జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ బీఎల్ఓలతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా, ఖచ్చితంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. కొత్తగా అర్హత పొందిన ప్రతి ఒక్కరి పేరును ఓటరు జాబితాలో చేర్చడం, మరణించిన వారు మరియు డూప్లికేట్ ఎంట్రీలను తొలగించడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. అలాగే, ఓటరు నమోదు కోసం వచ్చిన దరఖాస్తులను నిర్దిష్ట గడువులోగా పరిశీలించి, తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, యువ ఓటర్లను ప్రోత్సహించాలని సూచించారు.బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరించి, అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాలో చేర్చేలా కృషి చేయాలని జిల్లాలో 100 శాతం ఓటరు నమోదు కావాలని సంబంధిత అధికారులను బి ఎల్ వో లను ఆదేశించారు.ఈ సమావేశంలో జగిత్యాల ఆర్డీవో మధు సూదన్, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు, బి ఎల్ వో లు, జి. పి వో లు పాల్గొన్నారు.

### బీసీ మహిళల సబ్ కోటాతోనే

## మహిళా బిల్లు సాధ్యం

- పొలాస నరేందర్



**వేములవాడ,ఏప్రిల్ 21 (తెలంగాణ వాణి ప్రతినిధి) :** మహిళా రిజర్వేషన్ల అమలులో జాప్యం చేయకుండా, డీలిమిటేషన్‌తో సంబంధం లేకుండా తక్షణమే 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని బీసీ సాధికారిత సంఘం ఉత్తర తెలంగాణ జిల్లాల ఇంచార్జీ పొలాస నరేందర్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశ జనాభాలో సగభాగంగా ఉన్న 40 కోట్ల మంది బీసీ మహిళల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, ఈ బిల్లులో బీసీ మహిళలకు ఖచ్చితంగా సబ్ కోటా కేటాయించాలని ఆయన కోరారు. ఈ విషయంలో ప్రభుత్వం మరియు ప్రతిపక్షాలు సమిష్టిగా నిర్ణయం తీసుకుని, సాంకేతిక మార్పులతో పార్లమెంటులో ఏకగ్రీవంగా బిల్లును ఆమోదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.?డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మరికొంత కాలం జీవించి ఉన్నా లేదా దేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టి ఉన్నా బీసీలకు చట్టసభల్లో ఎప్పుడో రిజర్వేషన్లు దక్కేవని నరేందర్ ఈ సందర్భంగా గుర్తుచేశారు.

సామాజిక అసమానతలను రూపుమాపాలంటే కులగణన ఒక్కటే మార్గమని, జనగణనలోనే కులగణనను అంతర్భాగం చేసి బీసీల జనాభా లెక్కలను తేల్చాలని ఆయన కేంద్రాన్ని కోరారు. కులగణన అనేది కేవలం అంకెలు మాత్రమే కాదని, అది చారిత్రాత్మక అసమానతలను వెలుగులోకి తెచ్చే గొప్ప సాధనమని ఆయన అభివర్ణించారు.?ప్రస్తుతం చట్టసభల్లో కేవలం కొన్ని వర్గాల ఆధిపత్యం మాత్రమే కొనసాగుతోందని, ఇది ప్రజాస్వామ్య ప్రాథమిక సూత్రాలకే విరుద్ధమని నరేందర్ విమర్శించారు. నేటికీ అనేక కులాల వారు చట్టసభల మెట్లు ఎక్కలేకపోయారని, కేవలం రెండు మూడు సామాజిక వర్గాలకు చెందిన వారే 50 శాతానికి పైగా ఎమ్మెల్యేలు, ఎంపీలుగా కొనసాగడం ఆందోళనకరమని అన్నారు. జనాభా దామాషాను అనుసరించి అన్ని వర్గాలకు సమాన ప్రాతినిధ్యం లభించినప్పుడే నిజమైన ప్రజాస్వామ్యం సిద్ధిస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఎన్ని కుట్రలు ఎదురైనా మహాత్మా జ్యోతిబా పూలే కళలు కన్న రాజ్యాధికారాన్ని బీసీలు సాధించి తీరుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా చిత్తశుద్ధితో వ్యవహరించి, పెత్తనం లేని ప్రజాస్వామ్యాన్ని అందించాలని పొలాస నరేందర్ డిమాండ్ చేశారు.

### సత్రం నిర్మాణానికి 15 లక్షల రూపాయల

## విరాళం అందజేత



కొమురవెల్లి (తెలంగాణ వాణి ప్రతినిధి) సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో సత్ర నిర్మాణానికి విరాళం శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవాలయానికి 15 లక్షల రూపాయలు విరాళం ఇచ్చిన దాత రంగారెడ్డి జిల్లా బాలాపూర్ మండలము లోని బడంగ్పేట్ మున్సిపాలిటీకి చెందిన వొంగురు సత్యనారాయణడఅనిత యాదవ్ దంపతులు మంగళవారం రోజున శ్రీ మల్లికార్జున స్వామి వారి దేవాలయానికి 100 గదుల సత్ర నిర్మాణంలో భాగంగా (ఒక సత్రానికి)15 లక్షల రూపాయలు చెక్కు ద్వారా ఆలయ ఏఈఓలు బుద్ధి శ్రీనివాస్ ఇ రావుల సుదర్శన్ లకు అందించారు వారికి స్వామి వారి శేష వస్త్రం మరియు ప్రసాదం చిత్రపటాన్ని అందించారు ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం అందించారు ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు మల్లికార్జున్ ముఖ్య అర్చకులు ఆంజనేయులు. మనోహర్. పర్యవేక్షకులు చంద్రశేఖర్ జూనియర్ అసిస్టెంట్ మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ వాణి



# బడిని గుడితో సమానంగా చూస్తా

- ప్రభుత్వ బడులలో చదువుకుంటున్న విద్యార్థులను ప్రోత్సహించాలి
- మనకోసం మనం బ్రతుకుతూ మన చుట్టూ ఉన్నవారి కోసం బ్రతకడమే గొప్పతనం
- కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు నగదు, జ్ఞాపికలను అందజేత
- పాల్గొన్న సుశీలమ్మ ఫౌండేషన్ చైర్ పర్సన్ కోమటిరెడ్డి లక్ష్మి, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**చౌటుప్పల్ (తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి)** పేద విద్యార్థులు చదువుకు చేయూతనిస్తూ ప్రభుత్వ విద్యకు పెద్దపీట వేస్తూ మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం (2025-2026) లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానం పొందిన విద్యార్థినీ,విద్యార్థులకు తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ పేరు మీద రూ.25వేలు,రూ.15 వేలు , రూ.10 వేలు నగదు బహుమతితో పాటు జ్ఞాపికలను మంగళవారం మునుగోడు లోని క్యాంప్ కార్యాలయంలో జ్యోతి ప్రజ్వలన చేసి మనుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి దంపతులు కలిసి అందజేశారు.మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న 18 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ, ద్వితీయ,తృతీయ స్థానాల్లో ఉత్తీర్ణులైన 151 మంది విద్యార్థినీ,విద్యార్థులను సన్మానించి మొత్తం రూ. 24.50 లక్షల చెక్కులతో పాటు జ్ఞాపికలను అందజేశారు. పేదింటి విద్యార్థులకు చేయూతనిస్తూ ప్రభుత్వ విద్యను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో గత ఏడాది జులై 6న 2024-2025 విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో మొదటి, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన వారికి వరుసగా రూ.15వేలు , రూ.10 వేలు, రూ.7.5 వేలు నగదు బహుమతిని, 62 ప్రభుత్వ పాఠశాలలోని 189 విద్యార్థిని విద్యార్థులకు అందజేశారు. అదే స్ఫూర్తితో ఈ ఏడాది మరో అడుగు ముందుకేసి ఇంటర్లో ఉత్తీర్ణత సాధించిన వాళ్లకు నగదు బహుమతిని అందించారు.కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేస్తున్న ఈ సహాయానికి పేద తల్లిదండ్రుల్లో తమ పిల్లల్ని బాగా చదివించాలని ధైర్యం పెరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వ కళాశాలలో చదువుకుంటున్న విద్యార్థుల్లో పోటీ తత్వం పెరిగి మెరుగైన ఫలితాలను సాధిస్తున్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దంపతులు చేస్తున్న ఈ సహాయానికి విద్యార్థిని, విద్యార్థులు ఎంతో స్ఫూర్తి పొంది భవిష్యత్తులో తాము కూడా ఎదిగి పదిమందికి సహాయం చేసే విధంగా తయారవుతామని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి హామీ ఇచ్చారు. కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్పర్సన్ లక్ష్మి మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు చెప్పిన మాటలకు మేము కూడా స్ఫూర్తి పొందుతున్నామని, ముందు ముందు ఇటువంటి కార్యక్రమాలు చేస్తూ విద్యార్థులకు సహాయ సహకారాలు అందిస్తామని, ప్రతి విద్యార్థిని విద్యార్థి భవిష్యత్తులో పదిమందికి సాయం చేసే విధంగా తయారవ్వాలని ఆకాంక్షించారు. 2018 లో గడపగడప తిరిగి ఎంతో మంది సమస్యలు తెలుసుకున్నామని పది సంవత్సరాలుగా రాజగోపాల్ రెడ్డి ఫౌండేషన్ ద్వారా ఎంతో మందికి సహాయ సహకారాలు అందిస్తున్నారు. మునుగోడు నియోజకవర్గం నాయకులందరూ మీ ప్రాంతంలో ఉన్న సమస్యలను నా దృష్టికి తీసుకూరావాలని కోరారు. మా ఫౌండేషన్ భవిష్యత్తులో కూడా ఇటువంటి సహాయ సహకారాలు అందిస్తుందని భగవంతుడు ప్రతి ఒక్కరికి ఎంతో కొంత ఇస్తుంటాడు తమకున్న దాంట్లో తోచినంత ఇతరులకు సహాయం చేయాలని పిలుపునిచ్చారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ నాకంటే ఎక్కువగా సమాజం కోసం నా శ్రీమతి లక్ష్మీ పరితపిస్తుందని కరోనా కాలంలో ఐదు కోట్ల రూపాయల విలువచేసే నిత్యవసర సరుకుల పంపిణీలో ఆమె కీలకపాత్ర పోషించిందని గుర్తు చేశారు. ప్రభుత్వ బడుల్లో చదువుకుంటున్న పేద విద్యార్థులను మనం ప్రోత్సహించాల్సిందేనని వాళ్ళ తల్లిదండ్రులకు అండగా ఉండాల్సిందేనని పిల్లల భవిష్యత్తు కోసం మరింత సహాయం చేయాల్సిందేనని తీర్చి చెప్పారు.






నేను బడిని గుడితో సమానంగా చూసే వ్యక్తిని అని మానవసేవే మాధవ సేవకు భావించి సమాజంలో మార్పు తీసుకురావాలన్నారు. మునుగగోడు లో పదిమంది రాజగోపాల్ రెడ్డి తయారవ్వాలని రాజగోపాల్ రెడ్డి ఒక్కడే అనుకుంటే కాదని ప్రతి ఒక్కరూ మీ గ్రామాలలో మీకు చేతనేంత సహాయం చేయాలని కోరారు. విద్యా, వైద్యం సమాజంలో రెండు కండ్ల లాంటివి అని ప్రతి ఒక్కరూ గురుతర బాధ్యతగా ఆ విషయాల కోసం సహాయం చేయాలన్నారు. పేద తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు కోసం అహర్నిశలు శ్రమిస్తూ అవసరమైతే బంగారం అమ్మి కూడా చదివిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం విద్యా వైద్య విషయంలో సమూల మార్పులు తీసుకొస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థిని, విద్యార్థులను సెల్ఫోన్లకు దూరంగా ఉంచాలని డ్రగ్స్, గంజాయి, ఆన్లైన్ గేమ్స్ బెట్టింగ్స్ కు ఆకర్షితులు కాకుండా అనునిత్యం పిల్లల ప్రవర్తనను గమనిస్తూ చెడు మార్గం వైపు వెళ్లకుండా కాపాడాల్సిన బాధ్యత తల్లిదండ్రుల పైన ఉందని అన్నారు. మనకోసం మనం బ్రతకడంలో గొప్పేం లేదని మనకోసం మనం బ్రతుకుతూ మన చుట్టూ ఉన్న వారి కోసం బ్రతకడమే గొప్పతనం అని ప్రతి ఒక్కరూ తమ చుట్టూ ఉన్న వారి కోసం ఎంతో కొంత సహాయపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గం లోని పురపాలక చైర్మన్లు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫార్మాస్యూటికల్ పరిశోధనలో
# ముని శిరీషకు పీహెచ్.డీ



పటాన్ చెరు, ఏప్రిల్ 21, (తెలంగాణ వాణి రిపోర్టర్): ఫార్మాస్యూటికల్ పరిశోధనను విజయవంతంగా పూర్తిచేసిన హైదరాబాదు లోని గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ పరిశోధక విద్యార్థిని సుంకర ముని శిరీషను డాక్టరేట్ వరించింది. 'సంభావ్య మధుమేహ నిరోధక కారకాలుగా ఎన్-హెటెరోసైక్లిక్ సమ్మేళనాల రూపకల్పన, సంశ్లేషణ, జీవ సంబంధిత మూల్యాంకనం' అనే అంశంపై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న ఫార్మసీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ బేడ దుర్గాప్రసాద్ మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు.డాక్టర్ ముని శిరీష డాక్టరేట్ పరిశోధన, టైప్ 2 డయాబెటిస్ మెల్లిటస్ (టీ2డీఎం) నిర్వహణ కోసం నూతన చికిత్సా అణువులను అభివృద్ధి చేయడంపై దృష్టి సారించిందని తెలియజేశారు. వినూత్న మెడిసినల్ కెమిస్ట్రీ, గ్రీన్ సింథసిస్ పద్ధతుల ద్వారా, భోజనం తరువాత రక్తంలో గ్లూకోజ్ స్థాయిలతో ముడిపడి ఉన్న కీలక ఎంజైమ్ లకు వ్యతిరేకంగా బలమైన నిరోధక చర్యను కలిగి ఉన్న ఆశాజనకమైన హెటెరోసైక్లిక్ సమ్మేళనాలను ఈ అధ్యయనం గుర్తించినట్టు వివరించారు. వీటిలో కొన్ని సమ్మేళనాలు ప్రామాణిక ఔషధమైన అకార్బోస్ తో సమానమైన సామర్థ్యాన్ని ప్రదర్శించాయన్నారు. ఈ పరిశోధన, సురక్షితమైన, మరింత ప్రభావవంతమైన మధుమేహ నిరోధ చికిత్సల అభివృద్ధికి గణనీయమైన తోడ్పాటును అందిస్తుంది, భవిష్యత్ ప్రీ-క్లినికల్, క్లినికల్ పరిశోధనలకు బలమైన పునాదిని వేస్తుందని తెలిపారు.ముని శిరీష సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్డీ పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం విశ్వవిద్యాలయం, హైదరాబాద్ అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఫార్మసీ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి.శివకుమార్, పలు విభాగాల అధిపతులు, సిబ్బంది పలువురు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## విద్యతోపాటు సామాజిక అంశాల్లో
# విద్యార్థులకు అవగాహన కల్పించాలి

- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



టేక్మాల్ ( తెలంగాణ వాణి ప్రతినిధి) విద్యతోపాటు సామాజిక అంశాలపై విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ ప్రతిమా సింగ్ ఉపాధ్యాయులకు సూచించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 20 నుండి 26 వరకు సంక్షేమ వారోత్సవాలు ప్రారంభం అయిన నేపథ్యంలో రెండవ రోజు టేక్మాల్ మండల కేంద్రంలోని బీసీ హాస్టల్ లో ఎంపీడీవో.ఎంఈఓ తో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వసతి గృహంలోని స్టోర్ గది కిచెన్ షెడ్, డైనింగ్ హాల్, తరగతి గదులు, మరుగుదొడ్లు, పరిసరాలను పరిశీలించారు, కలెక్టర్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారిస్తూ చర్యలు తీసుకోవాలన్నారు. సంక్షేమ పాఠశాలలో విద్యార్థుల యొక్క ప్రతిభను సృజనాత్మకతలను వెలికి తీయడం మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండేందుకు తీసుకోవలసిన చర్యలు వివిధ సబ్జెక్టులలో జ్ఞానాన్ని మరియు శీఘ్ర ఆలోచనా విధానాన్ని పరీక్షించడం కోసం క్విజ్ పోటీలు, బాలల హక్కుల, కార్యక్రమాలు, బాలల హక్కులు, విద్య మరియు ఆరోగ్య అవగాహనపై వీధి నాటకాలు, సామాజిక న్యాయం, విద్య మరియు పర్యావరణం - ఆంగ్లంలో మరియు తెలుగులో చర్చ ప్రసంగాలు సామాజిక న్యాయ, ప్రకృతి మరియు సంస్కృతి అంశాలపై సృజనాత్మక వ్యక్తీకరణ పై డ్రాయింగ్, పెయింటింగ్ తదితర అంశాలపై కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రియాజుద్దీన్. ఎంఈఓ సుజాత. పంచాయతీ సెక్రెటరీ రాకేష్. తదితరులు పాల్గొన్నారు.

## బోయినిపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక
# తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే.

- గ్రామాల్లో సైబర్ నేరాలు,రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలి




రాజన్న సిరిసిల్ల (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఆకస్మికంగా మంగళవారం రోజున తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదవుతున్న కేసుల వివరాలు, రికార్డులను సమగ్రంగా వ రి శీ లిం చి , కే స ు ల దర్యాప్తులో ఎటువంటి అలసత్వం ప్రదర్శించకుండా, పెండింగ్‌లో ఉన్న కేసులను వేగవంతంగా పూర్తి చేసి, చట్టపరంగా నిందితులకు శిక్ష పడేలా కృషి చేయాలని ఆదేశించారు.పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లపై,అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై నిఘాను కఠినతరం చేయాలని, శాంతి భద్రతలకు భంగం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటూ సమగ్ర భద్రతను పరిరక్షించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా అధికారులు గ్రామాలను నిరంతరం సందర్శిస్తూ ప్రజలతో మమేకమై సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. తెలియని కాల్స్, మెసేజ్‌లు, లింకులు, ఓటీపీ లను ఎవరితోనూ పంచుకోవద్దని ప్రజలకు తెలియజేయాలని సూచించారు.రోడ్డు భద్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తు రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని, వాహనదారులుకు హెల్మెట్ , సిట్‌బెల్ట్ వినియోగం,మద్యం సేవించి వాహనం నడపడం వల్ల కలిగే అనర్థాలు,మైనర్ డ్రైవింగ్ లపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. ప్రజలకు నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల ప్రాముఖ్యతను వివరిస్తూ సీసీ కెమెరాల ఏర్పాటులో ప్రజలను, వ్యాపారస్తులను, ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేస్తూ సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. స్టేషన్ పరిధిలో గంజాయి,జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఎస్పీ వెంట డిఎస్పీ శ్రీనివాసులు,సీ.ఐ శ్రీనివాస్,ఎస్.ఐ రమాకాంత్, సిబ్బంది ఉన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు రాగిజావ అందజేత.

- రెండు నెలలు రాగిజావ అందజేస్తానన్న సర్పంచ్ దాము



హుస్నాబాద్ (తెలంగాణ వాణి ఆర్ సి) హుస్నాబాద్ నియోజకవర్గం అక్కన్నపేట మండలం గౌరవెల్లి గ్రామంలో పనిచేసే ఉపాధి హామీ కూలీలకు రాగి జావ అందజేసిన సర్పంచి పాంద్రాల దాము. వారు మాట్లాడుతూ మొదటి రోజు రాగిజావ, మజ్జిగకు సరిపడే ఖర్చులు ప్రదీప్ అందజేశారని తెలిపారు. ఇకనుంచి ఉపాధి హామీ పనులు ఎన్ని రోజులు జరిగినా కానీ ప్రతిరోజు ఉదయం రాగి జావా అందింస్తానని సర్పంచ్ పాంద్రాల దాము తెలియజేశారు. ఎండలు మండిపోతున్నాయి కాబట్టి పనికి వచ్చేవారు తొందరగాఅలసిపోతున్నారని అన్నారు. వారు ఆరోగ్యంగా ఉండాలంటే తప్పనిసరిగా రాగిజావ తాగాలని సూచించారు. అంతే కాకుండా ప్రతిరోజు ఉదయాన్నే చల్లని నీళ్లను కూడా తాన స్వంత ఖర్చులతోఅందజేస్తున్నానని తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఫోటో క్యాప్చర్ విధానం వల్ల ఉపాధి హామీ కూలీలు చాలా ఇబ్బందులు పడుతున్నారని, ఈ యాప్ ను తొలగించి మునుపటిలాగే పనులు కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మాచర్ల శ్రీనివాస్, వార్డు సభ్యులు మంద శ్రీనివాస్, గిరవేణి అనూష, బైరి శీను, రామస్వామి, పాములపర్తి రాజు, దండగుల సురేష్, వేముల లత, మాచర్ల బాలవ్వ, జానకి సంపత్, టెక్నికల్ అసిస్టెంట్ ఉమేష్, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటస్వామి, గ్రామ కార్యదర్శి నిర్మల, గ్రామస్తులు, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు

# డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహా ఆవిష్కరణ



నారాయణఖేడ్: మనూర్, ఏప్రిల్ 21 (తెలంగాణ వాణి ప్రతినిధి) మానూర్ మండల పరిధిలోని తుమ్నూర్ గ్రామంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహావిష్కరణ మహోత్సవం మంగళవారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి నారాయణఖేడ్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి, అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ ప్రపంచ దేశాలు గర్వించదగ్గ గొప్ప మేధావి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అని కొనియాడారు. వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి, అంటరానితనం నిర్మూలనకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు.ఆయన రాసిన రాజ్యాంగం వల్లే నేడు సామాన్యులకు సైతం సమాన హక్కులు, గౌరవం లభిస్తున్నాయని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని, విద్యతోనే సమాజంలో గొప్ప మార్పు తీసుకురావాలని అన్నారు . ఈ కార్యక్రమంలో సంజీవ్ గ్రామ సర్పంచ్,దత్తు బిరధర్ మానూర్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు,మోహన్ రెడ్డి,హన్మయ్య,భారత్,శ్రీశైలం, సర్పంచ్లు,బ్రహ్మానంద్ రెడ్డి మాజీ సర్పంచ్,అంబేద్కర్ విగ్రహా దాత మరియు స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ గ్రామాల నాయకులు, అంబేద్కర్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నీటీ సరఫరాలో ఇబ్బందులు రావద్దు

- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

**రాజన్న సిరిసిల్ల (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి)** వేసవి కాలం నేపథ్యంలో జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, గ్రామాల పరిధిలో మిషన్ భగీరథ నీరు సరఫరాలో ఇబ్బందులు రాకుండా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వేములవాడ మండలం అగ్రహారం సమీపంలోని మిషన్ భగీరథ ఫిల్టర్ బెడ్, వాటర్ ట్రీట్ మెంట్ ప్లాంట్, నీటి శుద్ధి, సరఫరా, రుద్రవరం లోని ఇన్ టెక్ వెల్ ను క్షేత్రస్థాయిలో మంగళవారం కలెక్టర్ పరిశీలించారు.అనంతరం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ ప్రస్తుత వేసవి ఉన్నందున ప్రతి ఇంటికి నల్ల నీరు వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. రోజు నీటి శుద్ధి కేంద్రాల నుంచి నీటి సరఫరా జరిగేలా మిషన్ భగీరథ ఇంజనీర్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. యంత్రాల మరమ్మత్తు ఉంటే త్వరితగతిన చేయించి అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. నీటి పారుదల, మిషన్ భగీరథ అధికారులు సమన్వయంతో ప్రాజెక్ట్ లలో నీటి మట్టాన్ని పరిశీలిస్తూ ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు.ఈ పరిశీలనలో మిషన్ భగీరథ ఇంట్రా, గ్రిడ్ కార్య నిర్వాహక ఇంజనీర్లు అన్వర్, సుమలత, డీఈ రాము తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడీ కేంద్రంలో పోషకాహారోత్సవాలు



ధర్మారం (తెలంగాణ వాణి ) పత్తిపాక ఒక్కోటోవ అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం బాల మేళా గ్రాడ్యుయేషన్ డే, పోషకాహారోత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ మాందాల శ్రావణి హరీష్ హాజరై అంగన్వాడీ కార్యక్రమాలకు తమ సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. ఎం.ఎల్.హెచ్.పి ఆధ్వర్యంలో ఏఎన్ఎం లక్ష్మి, అంగన్వాడీ టీచర్ పిల్లల ఎదుగుదల పరిశీలన, టీకాల వివరాల నమోదు కార్యక్రమాన్ని గురించి వివరించారు. 0-6 సంవత్సరాల పిల్లలకు, గర్భిణులకు, బాలింతలకు పోషకాహారం ప్రాముఖ్యత, ఆరోగ్య విద్య అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బాల మేళా చిన్నారులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు.గ్రాడ్యుయేషన్ డే అంగన్వాడీ నుండి పాఠశాలకు వెళ్లే చిన్నారులకు సర్టిఫికెట్లు ప్రదానం పోషకాహారోత్సవాలు స్థానికంగా లభించే పౌష్టికాహార పదార్థాలతో వంటల ప్రదర్శన, పోషక విలువల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పూసాల మల్లేశం,వార్డు సభ్యులు ఎదుల్ల అంజయ్య, రెచవేణి మహేష్, కర్నె నరేష్, ఎల్మదాసరి అంజమ్మ, గ్రామ పంచాయితీ కార్యదర్శి కిరణ్ కుమార్, ఎం.ఎల్.హెచ్.పి శ్రీలత,ఏ.ఎన్.ఎం లక్ష్మి, పద్మ, ఆశా కార్యకర్త మమత,గర్భిణులు, బాలింతలు, గ్రామ ప్రజలు, తల్లులు పాల్గొన్నారు.

# కేజీబీవీ ఆణిముత్యాలకు ఘన సన్మానం




వనపర్తి:ఏప్రిల్ 21 (తెలంగాణ వాణి ప్రతినిధి)బిసి పొలిటికల్ జేఏసీ ఆధ్వర్యంలో మదనాపురం కేజీబీవీ విద్యార్థులకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా టాపర్‌గా నిలిచిన అరుణ, మండల టాపర్‌గా నిలిచిన ఎం. రాధికలతో పాటు ఫార్మా టెక్నాలజీ మొదటి సంవత్సరంలో ఉత్తీర్ణత సాధించిన 30 మంది విద్యార్థులను ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. బిసి పొలిటికల్ జేఏసీ నాయకుడు మహేందర్ నాయుడు మాట్లాడుతూ హాస్టల్ విద్యార్థులకు ఏ సమస్య వచ్చినా తమ జేఏసీ ఎల్లవేళలా అండగా ఉంటుందని,వారి సమస్యల పరిష్కారం కోసం ముందుండి పోరాడుతామని భరోసా ఇచ్చారు. విద్యార్థులు జిల్లా, మండల స్థాయిలో మెరుగైన ర్యాంకులు సాధించడం పట్ల జిల్లా ఉపాధ్యక్షులు గూడూషా హర్షం వ్యక్తం చేశారు. క్రమశిక్షణతో కూడిన బోధన అందిస్తున్న టీచర్లను అభినందిస్తూ చదువుతో పాటు విద్యార్థులు క్రీడల్లో కూడా రాష్ట్ర స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు.?విద్యార్థుల విజయానికి కృషి చేసిన కేజీబీవీ ఇంచార్జ్ ఎం. రేణుక, టీచర్లు రాధిక, వైష్ణవిలను ఈ సందర్భంగా జేఏసీ నాయకులు సన్మానించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నామని, ఆహ్లాదకరమైన వాతావరణంలో వారు చదువుకుంటున్నారని రేణుక తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ గౌడ్,రవికుమార్, నాగన్న మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల

# సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు
- మున్సిపల్ కార్యాలయంలో పారదర్శకంగా తుర్క కాశ లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ



వేములవాడ,ఏప్రిల్ 21 (తెలంగాణ వాణి ప్రతినిధి) వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో తెలంగాణ మైనారిటీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో తుర్క కాశ కమ్యూనిటీ లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను మున్సిపల్ అధికారులతో కలిసి చైర్మన్ పుల్కం రాజు అత్యంత పారదర్శకంగా నిర్వహించారు. ప్రభుత్వం అందజేసే టూల్ కిట్లు మరియు జనరేటర్ల కోసం వచ్చిన దరఖాస్తులను అధికారులతో కలిసి ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అండదండలతో నియోజకవర్గంలో సంక్షేమ పాలన కొనసాగుతోందని కొనియాడారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నిరంతరం శ్రమిస్తున్నారని ఆయన మార్గదర్శకంలోనే అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ ఫలాలు నేరుగా అందుతున్నాయని స్పష్టం చేశారు.?వేములవాడ మున్సిపల్ పరిధి నుంచి మొత్తం 64 మంది దరఖాస్తు చేసుకోగా నేడు జరిగిన ముఖాముఖి ఇంటర్వ్యూలకు 37 మంది హాజరయ్యారని తెలిపారు. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవ వల్ల తుర్క కాశ కమ్యూనిటీకి చెందిన వారికి ఉపాధి కల్పించేందుకు ఈ పరికరాల పంపిణీకి శ్రీకారం చుట్టామని పుల్కం రాజు వివరించారు. క్షేత్రస్థాయిలో అర్హత ఉన్న ప్రతి పేదవాడికి ఎమ్మెల్యే సహకారంతో న్యాయం చేస్తామని ఎంపిక ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా పారదర్శకత పాటిస్తున్నామని తెలిపారు. ఎమ్మెల్యే నాయకత్వంలో వేములవాడ నియోజకవర్గాన్ని సంక్షేమంలో ఆదర్శంగా నిలుపుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ సంపత్ రెడ్డి, టౌన్ మిషన్ కోఆర్డినేటర్ భూలక్ష్మి, అధికారులు,సిబ్బంది మరియు కమ్యూనిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## హిందూ సమ్మేళనానికి ఎమ్మెల్యే

# కూనంనేని సాంబశివరావుకు ఆహ్వానం

- విజయవంతానికి పూర్తి మద్దతు హామీ




కొత్తగూడెం (తెలంగాణ వాణి) ఈ నెల 26న నిర్వహించనున్న హిందూ సమ్మేళనం కార్యక్రమానికి సంబంధించి సమ్మేళన నిర్వాహన కమిటీ సభ్యులు కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సమ్మేళనం కార్యక్రమానికి శుభాకాంక్షలు తెలియజేసి, కార్యక్రమం విజయవంతం కావడానికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ, హిందూ సమ్మేళనం కార్యక్రమం రాజకీయాలకు అతీతంగా, హిందూ సమాజ ఐక్యత, ధర్మ పరిరక్షణ, సాంస్కృతిక విలువల బలోపేతం కోసం నిర్వహించబడుతున్నదని పేర్కొన్నారు. అందువల్ల అన్ని రాజకీయ పార్టీలకు చెందిన హిందువులందరిని ఈ సమ్మేళనంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కమిటీ విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- మధిర ఏఎంసీ చైర్మన్ బండారు



బోనకల్ (తెలంగాణ వాణి) రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం రైతుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోందని మార్కెట్ కమిటీ చైర్మన్ పడిగెల బండారు నరసింహారావు అన్నారు. మంగళవారం బోనకల్ మండలంలోని ముష్టికుంట్ల, రావినూతల సొసైటీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఆయా గ్రామ సర్పంచ్ లతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ మొక్కజొన్న పంటను కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి విక్రయించి లబ్ధి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు, సర్పంచ్ లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, నాయకులు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## చలివేంద్రాలు నిర్వహణలో

# నిర్లక్ష్యం వహించొద్దు

- అధికారులు పర్యవేక్షించాలి
- ప్రతి కేంద్రంలో స్వచ్ఛమైన తాగునీరు నిరంతరం అందుబాటులో ఉండాలి
- మరిన్ని చలివేంద్రాల ఏర్పాటుకు సిద్ధంగా ఉండాలి
- కార్పొరేషన్లో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి
- అమృత్ పథకం నిధులతో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం
- కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్



**కొత్తగూడెం (తెలంగాణ వాణి)** చలివేంద్రాల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలకు సిఫారసు చేస్తామని, కార్పొరేషన్ పరిధిలోని వివిధ కూడళ్లలో ఏర్పాటు చేసిన చలివేంద్రాలను అధికారులు నిత్యం పర్యవేక్షించాలని కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్ హెచ్చరించారు. కార్పొరేషన్ కార్యాలయంలో తాగునీటి సరఫరా, చలివేంద్రాల నిర్వహణపై మంగళవారం ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని నిత్యం అందుబాటులో ఉంచాలని, నీటిని అందించే వర్కర్లు చలివేంద్రాల వద్దే ఉండి సేవలు అందించేలా చూడాలని ఆదేశించారు. ప్రస్తుతం పట్టణంలోని 11 ప్రధాన సెంటర్లలో చలివేంద్రాలు ఏర్పాటు చేశామని, ప్రజల అవసరాల దృష్ట్యా మరిన్ని కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్లలో ఎక్కడా తాగునీటి ఎద్దడి రాకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన చోట ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు. స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ప్రత్యేక కృషితో అమృత్ స్కీం కింద మంజూరైన నిధులతో పట్టణంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే పనులు వేగవంతంగా జరుగుతున్నాయని ఆయన వివరించారు. ప్రజలకు కనీస సౌకర్యాల కల్పనలో రాజీ పడే ప్రసక్తే లేదని, ప్రతి చుక్క నీరు సద్వినియోగం అయ్యేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఆయన పునరుద్ఘాటించారు.

## కొత్త బొగ్గు అమ్మకం విధానం లోనూ

# ప్రభుత్వ సంస్థలు సత్తా చాటాలి

- కోల్ ఎక్స్ఛేంజ్ అమ్మకం విధానంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి.
- తక్కువ ధరకు బొగ్గు విక్రయించి మార్కెట్లో నిలదొక్కుకోవాలి
- దేశవ్యాప్త బొగ్గు గనుల పనితీరుపై సమీక్ష
- కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి సూచనలు
- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరైన సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి




**కొత్తగూడెం సింగరేణి (తెలంగాణ వాణి)** భారతదేశాన్ని ఇంధన రంగంలో స్వయం సమృద్ధి దిశగా ముందుకు తీసుకెళుతున్న నేపథ్యంలో ప్రతీ ప్రభుత్వ సంస్థ కూడా బొగ్గు నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పోటీ మార్కెట్లో నిలదొక్కుకునేలా కృషి చేయాలని, సింగరేణి సంస్థ కూడా ఉత్పత్తి వ్యయం తగ్గించుకొని, నాణ్యతా ప్రమాణాలు పెంచుకొని ముందుకు సాగాలని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం కొత్త ఢిల్లీ నుంచి ఆయన దేశవ్యాప్త బొగ్గు కంపెనీల పనితీరుపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని బొగ్గు వినియోగదారులు తమకు నచ్చిన చోట నచ్చిన గ్రేడు బొగ్గును పొందే విధంగా నేషనల్ కోల్ ఎక్స్ఛేంజ్ ద్వారా బొగ్గు అమ్మకపు విధానాన్ని ప్రవేశపెట్టడం జరుగుతుందని, కనుక ప్రభుత్వ సంస్థలు పోటీ మార్కెట్లో నిలదొక్కుకోవడానికి బొగ్గు నాణ్యతా పాటించడం అత్యవసరమన్నారు. ఉత్పత్తి వ్యయం తగ్గించుకునేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని తద్వారా తమ బొగ్గు మార్కెట్లను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన సింగరేణి పై కూడా సమీక్షిస్తూ నేటి పోటీ మార్కెట్లో నిలదొక్కుకోవడానికి సింగరేణి సంస్థ నాణ్యమైన బొగ్గును తక్కువ ధరకు అమ్మడానికి కృషి చేయాలని అలాగే కొత్త గనులను చేపడుతూ నిర్దేశించిన లక్ష్యాలు సాధించాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి సింగరేణి తరపున సమీక్షలో పాల్గొన్న సంస్థ సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా భవిష్యత్తు ప్రణాళికలను వివరించారు. ఈ ఏడాది ఐదు కొత్త ఓపెన్ కాస్ట్ గనుల ప్రారంభానికి అవసరమైన అనుమతుల కోసం ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు. వీటిలో ఇల్లందులోని జేకే ఓసీ, మణుగూరు ఓపెన్ కాస్ట్ ఎక్స్టెన్షన్, రామగుండం ఓపెన్ కాస్ట్ 1ఫేజ్ 3, గోలేటి ఓసీ, ఆర్కే ఓపెన్ కాస్ట్ గనులు ఉన్నాయన్నారు. వీటికి అటవీ, పర్యావరణ శాఖల అనుమతులు అవసరమై ఉన్నాయని పేర్కొన్నారు. సింగరేణి సంస్థ వినియోగదారులకు మరింత నాణ్యమైన బొగ్గును అందించేందుకు చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఎండాకాలం బొగ్గు నిల్వలు లేకుండా రవాణా పెంచుతున్నట్లు వివరించారు. కాంపెన్సేటరీ అఫారెస్టేషన్ ( సి ఏ) భూమి అందుబాటులో లేనందున, సింగరేణిలో కొత్తగనులను వీలైనంత త్వరగా ప్రారంభించేందుకు వీలుగా సింగరేణి సంస్థకు సీపీఎస్యూ హోదా అవసరమై ఉందన్నారు. ఈ సమీక్షా సమావేశంలో సింగరేణి భవన్ నుంచి సంస్థ డైరెక్టర్లు ఎల్వీ సూర్యనారాయణ (ఆపరేషన్స్) , కె.వేంకటేశ్వర్లు (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్), తిరుమలరావు (ఈ అండ్ ఎం), ఈడీ(కోల్ మూవ్మెంట్) బి.వెంకన్న, జీఎం(కో ఆర్డినేషన్, మార్కెటింగ్) శ టి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పోచమ్మ తల్లి ఆలయం ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

- జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసిన బిజెపి నాయకులు




కొత్తగూడెం (తెలంగాణ వాణి) గ్రామీణ ప్రాంత ప్రజలు, హిందువుల ఆరాధ్య దైవమైన పోచమ్మ తల్లి ఆలయాన్ని ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బిజెపి జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి నాయకులు జిల్లా ఎస్పీ రోహిత్ రాజుకు వినతిపత్రం అందించారు. అనంతరం ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ పోచమ్మ తల్లి విగ్రహాన్ని, ఆలయాన్ని ధ్వంసం చేసినటువంటి వారిని వదిలి పెట్ట వద్దని పోలీసులు కోరినట్లు తెలిపారు. చుంచుపల్లి మండల పరిధిలోని కార్మిక ప్రాంతంగా ఉన్న గౌతమ్ పూర్ లోని పోచమ్మ తల్లి ఆలయాన్ని ధ్వంసం చేయడం విచారకరమన్నారు. మండల వ్యాప్తంగా నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్నటువంటి హిందూ బంధువులు అందరిని కూడా ఏకం చేసి పెద్ద ఎత్తున నిరసన తెలియజేస్తామన్నారు. దీనికి కారకులైన వారిని వెంటనే శిక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎస్పీని కోరారు. దేవాలయాలను ధ్వంసం చేసే విధంగా కొంతమంది దుండగులు పాల్పడటం విచారకరమన్నారు. ఇలాంటి చర్యలను ఖండిస్తూ అన్ని వర్గాల ప్రజలు ఏకతాటిపైకి వచ్చి నిరసన వ్యక్తం చేయాలని విజ్ఞప్తి చేశారు. పోచమ్మ తల్లిని గ్రామదేవతగా కొలిచే ఆనువాయితీ గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఒక్కరికి ఉంటుందన్నారు. గ్రామాల్లో ఏ శుభకార్యం జరిగిన పోచమ్మ తల్లికి పూజలు చేసినా అనంతరమే కార్యక్రమాలు మొదలు పెట్టుకుంటారని ఈ సందర్భంగా ఆయన సూచించారు.ఈరోజు చిన్న ఆలయమే కదా అని వదిలేస్తే రేపు పెద్ద దేవాలయాలు కూడా ముప్పు పొంచి ఉంటుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి చర్యలను వదిలి పెట్టవద్దని ఎస్పీకి అందించిన వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో జాతోత్ వెంకన్న, బలగం శ్రీధర్, పొన్నకంటి రాజు, బడే రమేష్, మంగిలాల్ స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి



పెగడపల్లి :ఏప్రిల్ 21(తెలంగాణ వాణి ప్రతినిధి ) పెగడపల్లి మండలంలోని దేవికొండ, నంచర్ల, రాములపల్లి లోని రాంనగర్ లో నంచర్ల పిఎసిఎస్ ద్వారా నిర్వహిస్తున్న వరి ధాన్యపు కొనుగోలు సెంటర్లను స్థానిక సర్పంచులు కుంటాల వనజ శ్రీనివాస్ నామ సురేందర్రావు అమిరిశెట్టి లక్ష్మీనారాయణ తో కలిసి ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ అనంతరం మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేయాలని అదేవి ధంగా కొనుగోలు కేంద్రాలలో మంచినీటి సౌకర్యం కల్పించాలని అలాగే రైతులు సేద తీర్చుకోవడానికి గుడారాలు లేదా గుడిసెల లాంటివి వేసి రైతులకు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్యామ్ సుందర్ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చెట్ల కిషన్ అజ్మీర అంజినాయక్ నాయకులు కడారి తిరుపతి తోట మల్లేశం, లైసెట్టి శంకరయ్య గాజుల నగేష్ బుర్ర తిరుపతి గౌడ్, నీరటి రాజ్ కుమార్, బుర్ర ప్రవీణ్ గౌడ్ , మోతె మల్లారెడ్డి చెట్ల రాజు ఉన్నారు.

# సమస్యల పరిష్కారానికి సహకరించండి

- ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అడ్డుకుంటే ప్రజా ఉద్యమం తప్పదు
- బీహెచ్ఈఎల్ యాజమాన్యానికి విన్నవించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్ చెరు, ఏప్రిల్ 21, (తెలంగాణ వాణి రిపోర్టర్)** రామచంద్రపురం డివిజన్ పరిధిలో గల బిహెచ్ఇఎల్ భూములకు సంబంధించి నెలకొన్న వివాదాలపై త్వరితగతిన చర్యలు తీసుకోవాలని.. కాలయాపన చేస్తే ప్రజల నుండి వ్యతిరేకత ఎదురు కోవాల్సి వస్తుందని బిహెచ్ఈఎల్ యాజమాన్యానికి పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి సూచించారు. మంగళవారం ఉదయం బిహెచ్ఇయల్ ఈడి శ్రీనివాస్, ఏజిఎం సురన్ ప్రసాద్ లతో ఎమ్మెల్యే జిఎంఆర్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వివిధ అంశాలపై చర్చించారు. ప్రధానంగా ఈఎస్ఐ చర్చి సమీపంలో గల బీరప్ప గుడిని బిహెచ్ఇయల్ పరిశ్రమ భూమిలో ఉందంటూ సంబంధిత అధికారులు తొలగించడం జరిగిందని తెలిపారు. ఇది మాత్రం సమంజసం కాదని.. పరిశ్రమ ఏర్పాటు చేయక ముందు నుండి గుడి అక్కడే ఉందని తెలిపారు. వెంటనే అదే స్థలంలో గుడిని పునర్నిర్మాణం చేపట్టకపోతే ప్రజల నుండి తీవ్ర నిరసన ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రజల భావోద్వేగాలకు సంబంధించిన అంశాలలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. రామచంద్రపురం రాయసముద్రం చెరువు సుందరీ కరణ అంశంలో ఎందుకు అడ్డుపడు తున్నారంటూ ప్రశ్నించారు. ప్రజోపయోగ అంశాలలో సహకరించాల్సింది పోయి అడ్డుకోవడం సమంజసం కాదని తెలిపారు. చెరువు సుందరీకరణ పనులకు ఎట్టి పరిస్థితుల్లో అడ్డంకులు తెలపవద్దని విజ్ఞప్తి చేశారు. ఈఎస్ఐ సమీపంలో గల క్రిస్టియన్ కమ్యూనిటీ స్మశాన వాటికలో కేవలం బీహెచ్ఈఎల్ ఉద్యోగులకు..వారి కుటుంబ సభ్యులకు మాత్రమే అంత్యక్రియలకు అనుమతిస్తున్నారని స్థానికులు తన దృష్టికి తీసుకొని రావడం జరిగిందని తెలిపారు. స్థానికులకు సైతం అనుమతించాలని కోరారు. అదే విధంగా హిందూ స్మశాన వాటికలో మౌలిక వసతుల కల్పనకు అభ్యంతరాలు తెలుప వద్దని కోరారు. ఈ అంశాలపై బుధవారం సాయంత్రం మరో మారు క్షేత్ర స్థాయి పర్యటన నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే జిఎంఆర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం మాజీ కార్పొరేటర్లు పుష్ప నగేష్, అంజయ్య, సీనియర్ నాయకులు పరమేష్, ఐలేష్, రామచంద్రపురం పుర ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

# స్వయం ఉపాధి అవకాశాలపై మహిళలు ఆశక్తిని పెంచుకోవాలి



భువనగిరి: 21ఏప్రిల్(తెలంగాణ వాణి విలేకరి) మహిళలు స్వయం ఉపాధి అవకాశాలపై అవగాహన, శిక్షణ పొంది ఉపాధి అవకాశాలు కల్పించుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి టీ నాగిరెడ్డి సూచించారు. మంగళవారం భువనగిరి జిల్లా కేంద్రంలో సేర్ఫ్ ( సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పావర్టీ ) సహకారంతో ఏపీ ప్రొడక్టివిటీ కౌన్సిల్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఉదిత టైలరింగ్ ట్రైనింగ్ సెంటర్ లో ఏంపవరింగ్ రూరల్ స్వయం సహాయక సంఘాల మహిళలకు గార్మెంట్ కటింగ్, స్కిల్స్ ఫర్ స్కూల్ యూనిఫార్మ్స్ పై శిక్షణ పొందిన మహిళలకు ధృవ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ భువనగిరిలోని ఉదిత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో భువనగిరి, వలిగొండ, బీబీనగర్ యాదగిరిగుట్ట, రామన్నపేట మూట కొండూరు, తుర్కపల్లి, బొమ్మలరామారం, మరియు రాజపేట మండలాలకు చెందిన సుమారు 200 మంది మహిళలకు కుట్టు శిక్షణ ఇవ్వడం అభినందనీయమన్నారు. జిల్లా అడిషనల్ గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి. కే. జంగారెడ్డి మాట్లాడుతూ శిక్షణ పొందిన మహిళలకు వచ్చే నెలలో జిల్లా లోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు యూనిఫామ్స్ తయారు చేసే అవకాశాన్ని శిక్షణ పొందిన మహిళలకు కల్పిస్తామన్నారు. ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ తో శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ రమణ , భువనగిరి ఏపీఎం మల్లేష్ , ఉదిత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షురాలు పాశం.అలివేలు జనార్ధన్, మోత్కూర్ ట్రైనింగ్ సెంటర్ అధికారి లక్ష్మీనారాయణ, ట్రైనింగ్ టీచర్స్ పబ్బల. విజయ, గీత, మహిళలు పాల్గొన్నారు.

## ఐకెపి సెంటర్ లోనే వరి ధాన్యశీ విక్రయించాలి



ఎల్లారెడ్డి (తెలంగాణ వాణి ప్రతినిధి) రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోని విక్రయించాలని ఎల్లారెడ్డి రెవిన్యూ డివిజనల్ అధికారి ప్రభాకర్ సూచించారు మంగళవారం ఎల్లారెడ్డి మండలంలోని మాచాపూర్ వరి కొనుగోలు కేంద్రాన్ని ఆర్డీఓ కాస్మిక సందర్శించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన వరి ధాన్యాన్ని ఐకెపి సెంటర్ లోని విక్రయించాలని ఆయన రైతులకు సూచించారు ఐకెపి సిబ్బంది సెంటర్ ల వద్ద రైతులకు అన్ని సదుపాయాలు కల్పించాలని ముఖ్యముగా వేసవికాలం సందర్భంగా మంచినీరు మజ్జిగ టెంటు వేయాలని సిబ్బందిని ఆదేశించారు ఆయన వెంట ఎల్లారెడ్డి తాసిల్దార్ ప్రేమ్ కుమార్ మరియు సిబ్బంది ఐకెపి సిబ్బంది రైతులు ఉన్నారు

## బి.ఎస్.పి జిల్లా ప్రధాన కార్యదర్శిగా రామిళ్ళ మురళి నియామకం



మందమర్రి టౌన్ ఏప్రిల్ 21 (తెలంగాణ వాణి విలేకరి ) మంచిర్యాల జిల్లా కేంద్రం లో మంగళవారం జరిగిన సమావేశంలో బహుజన్ సమాజ్ పార్టీ మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి గా రామిల్ల మురళిని నియ మించినట్లు బహుజన్ సమాజ్ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా మురళి కి నియామక పత్రాన్ని అంద జేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి పార్లమెంట్ ఇంచార్జి కాదాసి రవీందర్, జిల్లా ఇ సి మెంబర్ నాగు ల కిరణ్ బాబు తదితరు లు పాల్గొన్నారు.

## ముష్టిపల్లి లో పిడుగుపాటుకి రెండు బర్రె దూడలు మృతి



నాంపల్లి : ఏప్రిల్ 21 (తెలంగాణ వాణి ప్రతినిధి) నాంపల్లి మండలంలోని ముష్టిపల్లి గ్రామం లో మంగళవారం కురిసిన తీవ్రమైన గాలి తుఫాన్ లతో కూడిన భారీ వర్షం లో పిడుగు పడటం జరిగింది ఆ పిడుగుపాటుకు బట్ల వెంకటయ్య తండ్రి బుచ్చయ్య ఆప్యాయంగా పెంచుకున్న రెండు బర్రె దూడలు,కోళ్ళు ప్రాణాలు కోల్పోయాయి. అనంతరం బాధితుడు వెంకటయ్య మాట్లాడుతూ తను ఆప్యాయంగా పెంచుకున్న పాడి పశువులని నాలుగు నెలల క్రితమే జన్మించాయని రెండు దూడలను కోల్పోవడం చాలా బాధాకరమని ప్రభుత్వ అధికారులు స్పందించి తగిన సహాయం చేయాలని కోరారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య



రాయికల్: ఏప్రిల్ 21(తెలంగాణ వాణి): ప్రభుత్వ ఆదేశాల మేరకు "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక"లో భాగంగా నిర్వహిస్తున్న బడిబాట కార్యక్రమంలో ఉపాధ్యాయులు మంగళ వారం రోజున అయోధ్య, కుమ్మరి పెల్లి,ఉప్పుమడుగు గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి విస్తృతంగా అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా తల్లిదండ్రులు,విద్యార్థులతో సమావేశాలు నిర్వహించి ప్రభుత్వ పాఠశాలల ప్రాముఖ్యతను వివరించడం జరిగింది.ఈ గ్రామాలలో ప్రాథమిక విద్య పూర్తి చేసిన విద్యార్థులను తప్పనిసరిగా బాలికల ఉన్నత పాఠశాల,రాయికల్లో చేర్పించాలని ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులను కోరడమైనది. బాలికల విద్యాభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలు, భద్రతా చర్యలు గురించి ప్రత్యేకంగా వివరించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న సౌకర్యాలు మరియు నాణ్యమైన విద్య గురించి వివరించారు.ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్‌లు,నోటుబుక్కులు, పౌష్టికాహారంతో కూడిన మధ్యాహ్న భోజనం మాత్రమే కాకుండా,వచ్చే విద్యా సంవత్సరం నుండి అల్పాహారం మరియు పాలను కూడా అందించనున్నట్లు తెలిపారు.విద్యార్థుల ఆరోగ్యం,పోషణపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని వెల్లడించారు.ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన,అర్హత కలిగిన ఉపాధ్యాయులు ఆధునిక పద్ధతులతో బోధన అందిస్తున్నారని, డిజిటల్ తరగతులు,స్మార్ట్ క్లాస్‌లు, విద్యార్థి కేంద్రిత బోధన విధానాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు.ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధతో వ్యక్తిగత అభివృద్ధి, నైపుణ్యాల పెంపుదలకు కృషి చేస్తున్నారని వివరించారు. గత విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో 100% ఉత్తీర్ణత సాధించడంతో పాటు మండల స్థాయిలో ఉత్తమ మార్కులు సాధించడం ప్రభుత్వ పాఠశాలల ప్రతిష్టను మరింత పెంచిందని తెలిపారు. ఇది ప్రభుత్వ పాఠశాలలలో అందిస్తున్న నాణ్యమైన విద్యకు నిదర్శనమని పేర్కొన్నారు.చర్యలు చేపట్టినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పొన్నం రమేష్ గౌడ్, మండలోజు రవీందర్, నాగరాజు ,శ్రీకాంత్ గౌడ్, పద్మజ, వనిత, తిరుమల, అయోధ్య ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు శైలజ,వనమాల ప్రవళిక, విట్టల్, ఉప్పు మడుగు ప్రధానోపాధ్యాయులు నరసయ్య ఉపాధ్యాయులు స్వరూప శిరీష రాజేశం లావణ్య కుమ్మరి పెల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవలక్ష్మి,హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ చావును ఎవరు కోరుకోలేదు

- మాజీ సీఎంగా ఆయనకు గౌరవం ఇచ్చాం
- అసెంబ్లీకి వచ్చి అన్ని అంశాలపై చర్చించాలని ఆహ్వానించాం
- అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ, బీసీ బిల్లు పై చర్చకు ఆహ్వానించినా స్పందించని కెసిఆర్
- రేవంత్ రెడ్డి సర్కార్ ఎందుకు పోవాలి..?
- కరీంనగర్ మీడియా సమావేశంలో మంత్రి అడ్లూరి



కరీంనగర్ ఏప్రిల్ 21 (తెలంగాణ వాణి ప్రతినిది) తెలంగాణ మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ చావును ఎవరు కోరుకోలేదని కేసీఆర్ గౌరవం ఇచ్చి తెలంగాణలో ఏర్పాడిన ప్రజా ప్రభుత్వానికి సలహాలు,సూచనలు ఇవ్వాల ని అనేక సందర్భాల్లో విజ్ఞప్తి చేయడం జరిగిందని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కరీంనగర్ నగరంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో మంగళవారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, సూడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,అర్బన్ బ్యాంకు చైర్మన్ కర్ర రాజశేఖర్ తో పాటు పలువురు నేతలతో కలిసి ఏర్పాటుచేసిన పత్రిక విలేకరుల సమావేశంలో అన్నారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ జగిత్యాలలో బీఆర్ఎస్ పార్టీ ఈనెల 20వ తేదీన నిర్వహించిన సభలో మాట్లాడిన మాటలను తీవ్రం గా ఖండిస్తున్నట్లు మంత్రి తెలిపారు.అనేక సంవత్సరా లుగా పోరాటం చేసిన ఎస్సీ వర్గీకరణ బిల్లు సందర్భంగా అసెంబ్లీకి వచ్చి సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరిన ప్పుడు అసెంబ్లీకి రాలేదని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. బీసీలకు 42 శాతం బిల్లు విషయంలో సైతం కేసీఆర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీకి వచ్చి చర్చలో పాల్గొ నాలని గౌరవంగా ఆహ్వానిం చారని అయినప్పటికీ కేసీఆర్ అసెంబ్లీకి రాలేదని మంత్రి అడ్లూరి అన్నారు.రాష్ట్రం 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు మార్పు కోరుకొని ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నారని అయితే 2023 ఎన్నికల ఫలితాలకు ముందే బీఆర్ఎస్ నాయకులు మూడోసారి అధికారంలోకి వస్తామని ముందస్తు విజయోత్సవాలు నిర్వహించుకున్నారని మంత్రి అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికా రంలో ఉన్న సమయంలో రైతుబంధు నిధులు టింగు టింగుమని పడ్డాయని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నార ని 2023లో చివరి రైతుబంధు వేసినప్పుడు హైదరాబాద్ చుట్టూ ఉన్న ఔటర్ రింగ్ రోడ్డు ను అగ్గువకు కుదువ బట్టి రైతుబంధు డబ్బులు జమ చేశారని మంత్రి అన్నారు.బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న సమయం లో చేసిన అప్పులకు ప్రతినెల రూ.6వేల కోట్లు వడ్డీలు చెల్లిస్తున్నామని మంత్రి తెలిపారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ సంక్షోభం లో ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగు తుందని మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్ నాయకులు ఏకవ చనంతో మాట్లాడుతున్నారని మంత్రి అన్నారు. 2014 నుండి 2018 వరకు 2018 నుండి 2023 వరకు బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న సమయం లో ప్రతిపక్ష నాయకులుగా ఉన్న జానారెడ్డి,భట్టి విక్రమా ర్క ఏనాడు ఏకవచనంతో ముఖ్యమంత్రిని అమర్యాదగా మాట్లాడలేదని మంత్రి గుర్తు చేశారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సర్కారు పోవాలని అంటు న్నారని ఎందుకు పోవాలని మంత్రి లక్ష్మణ్ కుమార్ ప్రశ్నించారు.అధికారంలోకి వచ్చిన ప్రజా ప్రభుత్వం పేదలకు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు,సన్న బియ్యం పంపిణీ,200 యూనిట్ల లోపు ఉచిత కరెంటు వంటి అనేక పథకా లను అమలు చేయడంతో పాటు ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో నాలుగు గ్యారంటీలు అమలు చేస్తుందని ప్రజల కోసం పని చేస్తున్న ప్రభుత్వం పోవాలని ఎందుకు కోరుకుంటున్నారని మంత్రి ప్రశ్నించారు. 2014, 2018 ఇచ్చిన ఒక హామీను కేసీఆర్ నెరవేర్చలేదని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. దళితులకు మూడు ఎకరాల భూమి,డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మిస్తామని కేసీఆర్ మోసం చేశారని మంత్రి అన్నారు. రెండు సంవత్సరాల నాలుగు నెలల క్రితం ఏర్పడిన ప్రభు త్వంపై బీఆర్ఎస్ నాయకులు ఎందుకంత కోపం అని మంత్రి అన్నారు.ధాన్యం కొనుగోలు పై జగిత్యాల సభలో కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి లక్ష్మణ్ కుమార్ తీవ్ర అభ్యంతరం తెలిపారు.గత ప్రభుత్వ కాలంలో తరుగు,తప్ప,తాలు పేరుతో తూకంలో కోతలు విధించేవారని మంత్రి పేర్కొ న్నారు.ఇందులో 2023లో అధికారంలోకి వచ్చిన ప్రజా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుం టుందని మంత్రి తెలిపారు. సన్నవడ్లకు రూ.500 బోనస్ ఇవ్వడంలో పాటు రైతులు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేస్తున్నామని మంత్రి తెలిపారు.మీ రబీ సీజన్లో రైతులు పండించిన ధాన్యం కొనుగోలు అన్ని రకాల చర్యలు చేపట్టామని వచ్చే వర్షాకాలం యూరియా కోరత లేకుండ చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. రాష్ట్ర శాసనసభలో 64 మంది కాంగ్రెస్ సభ్యులు ఉండగా 40 మంది కొత్తగా ఎన్నికైన వారని మంత్రి తెలిపారు. అసెంబ్లీలో సీనియర్ సభ్యులుగా ఉన్న వారి నుంచి కొత్తగా ఎన్నికైన తాము సభ మర్యాదలు నేర్చుకుందామని అనుకుంటే బీఆర్ఎస్ సీనియర్ శాసన సభ్యులు ముఖ్యమంత్రి ని ఏకవచనంతో సంబోధిస్తున్నా రని ఇదేనా సీనియర్ సభ్య లు కొత్తగా ఎన్నికైన వారికి నేర్పించే మర్యాద అనే మంత్రి మండిపడ్డారు. గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్ తన మంత్రి వర్గ సహచరుల తో ఏనాడైనా మాట్లాడారని మంత్రి లక్ష్మణ్ కుమార్ ప్రశ్నించారు.కేసీఆర్ ఏం మాట్లాడినా కుటుంబంలోని హరీష్ రావు,కేటీఆర్,కవిత, సంతోష్ రావులతో మాత్రమే వారిని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. రెండున్నర సంవత్సరాల క్రితం ఒక సామాన్య కార్యకర్తగా ఉన్న తనకు రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే టికెట్ ఇచ్చి క్యాబి నెట్లో అవకాశం కల్పించి ముఖ్యమంత్రి పక్కన కూర్చొ ని అన్ని అంశాలపై చర్చించే స్వేచ్ఛగా ముందుకు సాగుతున్నమని మంత్రి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని వర్గాలను సమానంగా చూస్తూ సమాన అవకాశాలు కల్పిస్తున్నారని మంత్రి తెలిపారు.రేవంత్ రెడ్డి నాయకత్వంలో వచ్చే ఎన్ని కల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి అధికారంలో వస్తుందని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో ఎస్ సీఐ గోదామ ల్లో పేరుకుపోయిన బియ్యం నిల్వలను కేంద్రంతో మాట్లాడి తరలించే ప్రక్రియను కేంద్ర మంత్రి బండి సంజయ్ తీసుకోవాలని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు.కాళేశ్వరం కేసు విషయం సీబీఐకి అప్పగి స్తే కేంద్రం స్పందించడం లేదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా ఉన్న బండి సంజ య్ ఈ విషయంలో చొరవ తీసుకొని సీబీఐ విచారణ జరిగే విధంగా చర్యలు తీసు కోవాలని మంత్రి సూచించారు. ముఖ్యమంత్రితో త్వరలో జగిత్యాలలో సభ నిర్వహి స్తామని మంత్రి తెలిపారు. ఆర్టీసీ కార్మికుల సమ్మెపై స్పందించిన మంత్రి ఆ శాఖ మంత్రి కార్మిక సంఘాల నేతలతో మాట్లాడుతారని అన్నారు.గత ప్రభుత్వం లాగా తాము ఆర్టీసీ కార్మికుల ఇబ్బంది పెట్టమని మంత్రి అన్నారు. ఈ మీడియా సమావేశంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యం శంకర్, మాజీ ఎంపీపీ పడితపెల్లి కిషన్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దుబ్బాసి బుచ్చయ్య,మండల కాంగ్రెస్ అధ్యక్షులు పురుమ ళ్ళ మనోహర్,జిల్లా కాంగ్రెస్ నాయకులు రోమాల రమేష్, బైరిశెట్టి సంపత్,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు



దుమ్ముగూడెం, ఏప్రిల్ 21 న్యూస్ (తెలంగాణవాణి ప్రతినిధి): భద్రాచలం నియోజకవర్గం దుమ్ముగూడెం మండలంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం జరిగింది. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గుంట పద్మ, చిలగంజి తులసిల ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో వారి కుటుంబాలతో కలిసి ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేశారు. ఈ కార్యక్రమం పేదలకు సొంత ఇల్లు ఇచ్చే ప్రభుత్వ పథకంలో మరో మెయిల్ రాయి. ఎమ్మెల్యే మాట్లాడుతూ, "రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇల్లు పథకం ప్రతి పేదవారికి చేరాలి. పేదల సొంతింటి కలకు ఇది మైలురాయి" అని పేర్కొన్నారు. లబ్ధిదారుల కుటుంబాలు ప్రభుత్వాన్ని, ఎమ్మెల్యే ని శుభాకాంక్షలతో అభినందించాయి. కార్యక్రమం చివరిలో లబ్ధిదారులు గుంట పద్మ, చిలగంజి తులసిలు ఎమ్మెల్యే ని శాలువాతో సత్కరించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యులుగా ఎన్నికైన ప్రముఖులు


గుండోజి శ్రీనివాస్


బొద్దూరి సతీష్


సంఘ మాలతి


అస్మ శాఇస్తా

కోరుట్ల:ఏప్రిల్ 21 (ఆర్.సి తెలంగాణ వాణి) కోరుట్ల పట్టణంలోనీ మంగళవారం రోజున కో-ఆప్షన్ సభ్యుల ఎన్నిక ప్రక్రియ శాంతియుత వాతావరణంలో నిర్వహించబడింది. మున్సిపల్ కార్యాలయంలో జరిగిన ఈ ఎన్నికల కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేశారు.

ఈ ఎన్నికల్లో గుండోజి శ్రీనివాస్, బొద్దూరి సతీష్, సంఘ మాలతి, అస్మా శాఇస్తా కో-ఆప్షన్ సభ్యులుగా మొత్తం నలుగురు ఎన్నికయ్యారని మున్సిపల్ కమిషనర్ రవీంధర్ తెలిపారు. నూతనంగా ఎన్నికైన సభ్యులను స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరేలా కృషి చేయాలని కోరారు.నూతనంగా ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ తమపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తామని మా ఎన్నికకు సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

# జిల్లాలో విద్యాహక్కు చట్టం

# అమలయ్యేనా...?

**- కార్పొరేట్ స్కూల్లో ఉచిత విద్యకు నోచుకోని పేద విద్యార్థులు**

**- ప్రైవేటు బడుల్లో అమలుగాని 25 శాతం రిజర్వేషన్**

**- ఏజెన్సీ ప్రాంతంలో విద్యావ్యాపారం చేస్తున్న వారు తమ భాధ్యతలు మర్చిపోయారా ?**




భద్రాద్రి జిల్లాలో విద్యాహక్కు చట్టం అమలు కాకపోవడంతో పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరుగుతోంది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21ఏ ప్రకారం దేశంలోని 6 నుంచి 14 ఏళ్ల వయస్సుగల పిల్లలందరికీ తప్పనిసరిగా ఉచిత, నిర్బంధ విద్య అమలు చేయాల్సి ఉంది. ఇందులో భాగంగా 8తరగతిలోపు పిల్లలకు ఉచితంగా అభ్యసించే హక్కును కల్పించింది. ఎలిమెంటరీ స్థాయిలో పిల్లలకు ఉచిత, నిర్బంధ విద్య అమలు చేసేందుకు గాను 2009లో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రత్యేకంగా విద్యాహక్కు చట్టం -2009ని రూపొందించింది. ఇందులో భాగంగా ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు తమ విద్యార్థులకు తప్పనిసరిగా విద్యాహక్కు చట్టం అమలు చేయాల్సి ఉంది. కాగా జిల్లా స్థాయి అధికారుల నిర్లక్ష్య వైఖరి కారణంగా ఎంతో మంది విద్యార్థులకు తీరని అన్యాయం జరుగుతోంది. గత విద్యా సంవత్సరంలో జిల్లాలో ఎక్కడ అమలయిందో అధికారులకే తెలియాలి. విద్యాహక్కు చట్టం -2009 ప్రకారం పిల్లలను చేర్చుకోవడంలో ఎయిడెడ్, అన్ ఎయిడెడ్, ప్రైవేటు పాఠశాలలు 25 శాతం రిజర్వేష న్ అమలు చేయాల్సి ఉంది. చట్టం ప్రకారం 5 శాతం అనాధలు, అంగవైకల్యంగల పిల్లలు, హెచ్ఐవీ సోకిన పిల్లలకు, 10 శాతం షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) పిల్లలకు, 4 శాతం షెడ్యూల్డ్ తెగల (ఎస్టీ) పిల్లలకు, 6 శాతం బలహీన వర్గాలు (బీసీ), మైనారి టీ పిల్లలకు ఉచితంగా విద్యను బోధించాల్సి ఉంది. విద్యాహక్కు చట్టంలో భాగంగా పైన పేర్కొన్న అర్హతలు గల విద్యార్థులకు ఉచిత విద్యను అందించేందుకు ప్రైవేటు యాజమాన్యాల కింద పనిచేసే విద్యా సంస్థలు ముందుకు రావడంలేదు. కొన్ని పాఠశాలలను మినహాయిస్తే దనార్జనే ధ్యేయంగా పని చేస్తున్న కార్పొరేట్, ఇతర ప్రైవేటు విద్యా సంస్థలు చట్టాన్ని తుంగలో తొక్కడమేగాకుండా, ప్రశ్నించిన వారికి అడ్మిషన్లు కూడా ఇవ్వకుండా వేధిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. జిల్లాలో ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలలతో పాటుగా పలు కార్పొరేట్ విద్యా సంస్థలు ఉన్నాయి. విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. ఆయా పాఠశాలల్లో ఎక్కడ కూడా విద్యాహక్కు చట్టం అమలు కావడం లేదన్న విషయం అధికారులకు తెలియదా? కొందరు తమ పాఠశాలలో పని చేస్తున్న టీచర్స్, సిబ్బంది పిల్లలకు విద్యాహక్కు చట్టం ద్వారా చదువు చెపుతున్నట్టు తప్పుడు లెక్కలు చూపుతున్నట్టు సమాచారం... జిల్లా అధికారుల అజమాయిషీ విద్యా సంస్థల నిర్వాహకులు వేలకు వేలు ఫీజుల రూపంలో వసూలు చేస్తున్నారు. విద్యార్థుల పక్షాన పోరాడాల్సిన విద్యార్థి సంఘాల నాయకులు కూడా విద్యాహక్కు చట్టంపై యాజమాన్యాలను ప్రశ్నించలేని పరిస్థితి నెలకొంది. జిల్లా అధికారులు ఎవరు కూడ ఈ విషయమై ధృష్టిసారించకపోవడంతో చట్టం నిర్వీర్యమయ్యే పరిస్థితులు ఉన్నాయి. ఇదిలా ఉండగా ఈ నెల 24 నుంచి పాఠశాలలకు వేసవి సెలవులు ఉన్నాయి. అనంతరం జూన్‌లో జిల్లా వ్యాప్తంగా పాఠశాలలు పున:ప్రారంభం కానున్నాయి.

### కలెక్టర్ ద్రుష్టి సారించాలి

భాద్యతలు చేపట్టిన 50రోజుల్లోనే ప్రతి విభాగంలో పాలన పరంగా ప్రత్యేక ముద్ర వేసిన జిల్లా కలెక్టర్ అంకిత్ ఐఏఎస్ ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ తీరులో అనేక మార్పులు తెచ్చారు. ఆయన ప్రత్యేక ద్రుష్టి సారించి ఈ విద్యా సంవత్సరం ఆరంభం నుంచే ప్రయివేట్, కార్పొరేట్ పాఠశాలల్లో విద్యాహక్కు చట్టం అమలయ్యేలా చర్యలు చేపడితే పేద కుటుంబాలకు చెందిన పలువురు విద్యార్థులకు మేలు చేకూర్చినట్లు అవుతుంది.



సీనియర్ జర్నలిస్ట్
అఫ్జల్ పఠాన్ 9703247143

## మళ్లీ కేసీఆర్ పాలన రావాలని

# ప్రజలు కోరుకుంటున్నారు

**- కేసీఆర్ మళ్లీ సీఎం కావడం ఖాయం - మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు**



పాల్వంచ (తెలంగాణ వాణి) తెలంగాణ సమాజం మొత్తం కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారని, తప్పకుండా మళ్లీ ఆయనే తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావడం ఖాయమని మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరావు అన్నారు. మంగళవారం పాత పాల్వంచలోని ఆయన స్వగృహంలో కొత్తగూడెం నియోజకవర్గ, పాల్వంచ పట్టణ, మండల ముఖ్య కార్యకర్తలు, నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రాబోయే రెండున్నరేళ్లలో మళ్లీ బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని, దీన్ని దృష్టిలో పెట్టుకుని ఇప్పటి నుండే పార్టీని సంస్థాగతంగా మరింత బలోపేతం చేయడంపై దృష్టి సారించాలన్నారు. అలాగే బూత్ స్థాయిలో బలమైన కమిటీల నిర్మాణమే రాబోయే విజయానికి పునాది అన్నారు. నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి అందరు సమిష్టి కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. భవిష్యత్ బీఆర్ఎస్‌దే అన్నారు. కేసీఆర్ గెలుపును ఏ శక్తి కూడా ఆపలేదన్నారు. రాష్ట్ర ప్రజల్లో కాంగ్రెస్ పార్టీపై తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు. రైతులు, విద్యార్థులు, ఉద్యోగులు ఇలా అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్‌ను చీదరించుకుంటున్నారన్నారు. కార్యకర్తలతో నాయకులంతా సమిష్టిగా ముందుకు సాగుదాం అని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు వనమా రాఘవేందర్, సీనియర్ నాయకులు కిలారు నాగేశ్వరరావు, కనగాల బాలకృష్ణ, మల్లెల రవిచంద్ర, పాల్వంచ పట్టణ అధ్యక్షుడు మంతపురి రాజుగౌడ్, కాంపెల్లి కనకేష్, పాల్వంచ మండల అధ్యక్షుడు పూసల విశ్వనాథం, మల్లెల శ్రీరామ్మూర్తి, బీఆర్ఎస్ కార్పొరేటర్లు బత్తుల మధుచంద్, సిందూ తపస్వి, గుగులోత్ రాంబాబు, గోవాడ గుణచరిత్, పాల్వంచ పట్టణ బిఆర్ఎస్ మహిళ అధ్యక్షురాలు బట్టు మంజుల, నాయకులు కేటిపిఎస్ ఆర్కే, ముత్యాల ప్రవీణ్, దాసరి నాగేశ్వరరావు, మిరియాల అలివేలు, అల్లి సాయికిరణ్ పాల్గొన్నారు.




# దుమ్మురేపిన బంగారు నాణేలు

**- కోటిన్నర విలువైన డాలర్ల అమ్మకం**

**తిరుమల, ఏప్రిల్** అక్షయ తృతీయ పర్వదినాన్ని పురస్కరించుకుని తిరుమల శ్రీవారి సన్నిధిలో బంగారు నాణేల విక్రయాలు రికార్డు స్థాయికి చేరాయి. ఆదివారం ఒక్కరోజే రూ. 70 లక్షలు, సోమవారం మరో రూ. 40 లక్షల మేర వ్యాపారం జరిగింది. తిరుమలలో మాత్రమే కాదు తెలుగు రాష్ట్రాల్లోని జ్యువెలరీ షాపులు, డిజిటల్ గోల్డ్ ప్లాట్‌ఫామ్స్ కూడా కొనుగోలుదారులతో కిక్కిరిసిపోయాయి.అక్షయ తృతీయ పర్వదినం సందర్భంగా తిరుమలలో రికార్డు స్థాయిలో బంగారు నాణేలు విక్రయాలు జరిగాయి. తిరుమలలో శ్రీవారి ఆలయం ఎదురుగా ఉన్న టీటీడీ బంగారు, వెండి, రాగి డాలర్ల విక్రయ కౌంటర్‌లో భక్తులు భారీగా కొనుగోళ్లు జరిపారు. ఆదివారం రోజు ఏకంగా రూ.70 లక్షలు, సోమవారం రూ.40 లక్షల విలువైన డాలర్లను భక్తులు కొనుగోలు చేశారు. గతేడాది అక్షయ తృతీయ సందర్భంగా దాదాపు రూ.90 లక్షల విలువైన డాలర్లను కొనుగోలు చేయగా.. ఈ ఏడాది అంతకుమించి కొనుగోళ్లు జరిగాయి. అది కూడా బంగారం ధరలు భారీగా పెరిగినా సరే భక్తులు బంగారు నాణేలను కొనుగోలు చేశారు. అక్షయ తృతీయ గడియలు ఆదివారం మధ్యాహ్నం నుంచి మధ్యాహ్నం వరకు ఉండటంతో భక్తులు నాణేలను కొనుగోలు చేశారు. శ్రీవారి ముద్ర ఉన్న నాణేలను కొనుగోలు చేయడం శుభప్రదమని భావించిన భక్తులు టీటీడీ విక్రయశాలలకు క్యూ కట్టారు.టీటీడీ తిరుమలలో శ్రీవారి చిత్రంతో బంగారు డాలర్లను విక్రయిస్తోంది. అలాగే వెండి, రాగి డాలర్లు కూడా అందుబాటులో ఉన్నాయి. అయితే ఇటీవల బంగారం ధరల్లో మార్పులు చేయడంతో టీటీడీ కూడా నిబంధనల్ని మార్చాల్సి వచ్చింది. తిరుమలలో విక్రయించే బంగారు డాలర్ల ధరలు వారానికి ఒకసారి మార్చేవారు. ప్రస్తుతం బంగారం ధరలు రోజూవారీ మారుతున్నాయి. ఈ క్రమంలో టీటీడీకి నష్టం వస్తోంది.. అందుకే టీటీడీ అందుకు తగిన విధంగా మార్పులు చేశారు.మరోవైప తిరుమల శ్రీవారికి మరో భారీ విరాళం అందింది. హైదరాబాద్‌కు చెందిన వైకెడి మల్లికార్జునరావు అనే భక్తుడు తన కుటుంబ సభ్యుల పేరుతో రూ.కోటి విరాళం అందజేశారు. అందులో టీటీడీ శ్రీ వేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు రూ.25 లక్షలు, శ్రీ వేంకటేశ్వర గో సంరక్షణ ట్రస్టుకు రూ.20 లక్షలు, శ్రీ వేంకటేశ్వర వేద పరిరక్షణ ట్రస్టుకు రూ.10 లక్షలు, శ్రీ వేంకటేశ్వర ప్రాణదాన ట్రస్టుకు రూ.25 లక్షలు, బర్డ్ ట్రస్టుకు రూ.10 లక్షలు, శ్రీ వేంకటేశ్వర విద్యాదాన ట్రస్టుకు రూ.10 లక్షలు విరాళం అందజేశారు. ఈ మేరకు దాత శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో పేష్కార్ రామకృష్ణకు విరాళం డీడీలను అందజేశారు.

# 46 మండలాల్లో తీవ్ర ఎండలు

**విజయవాడ,** ఆంధ్రప్రదేశ్‌లో ఓవైపు ఎండలు, మరోవైపు వేడిగాలులు, ఉక్కపోత వాతావరణం కనిపిస్తోంది. దీనికి తోడు కొన్ని జిల్లాల్లో పిడుగులతో కూడిన వర్షాలు కురుస్తున్నాయి. ఈ విభిన్నమైన వాతావరణ పరిస్థితుల్ని గమనించి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ సూచించారు. ఇవాళ రాష్ట్రవ్యాప్తంగా 46 మండలాల్లో తీవ్ర వడగాల్పులు, 29 మండలాల్లో సాధారణ వేడగాలులు వీచే అవకాశం ఉందని.. పలు జిల్లాల్లో వర్షాలు పడే ఛాన్స్ ఉందంటున్నారు.ఆంధ్రప్రదేశ్ నిప్పులకొలిమిలా మారింది.. ఓ ఎండ, వేడిగాలులు, ఉక్కపోతతో జనాలు అల్లాడిపోతున్నారు. కోస్తాతో పాటుగా రాయలసీమల్లోని పలు ప్రాంతాల్లో వేడి గాలులు వీస్తున్నాయి. రాష్ట్రంలో ఎండ, వేడిగాలులు, ఉక్కపోత తీవ్ర ప్రభావం చూపుతున్నాయని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. ఇవాళ 46 మండలాల్లో వేడిగాలులు తీవ్రంగా వీస్తాయని.. 29 మండలాల్లో వేడిగాలులు వీస్తాయని అంచనా వేశారు. గురువారం 54 మండలాల్లో తీవ్రమైన వేడిగాలులు, 15 మండలాల్లో వేడిగాలులు వీచే అవకాశం ఉంది అన్నారు. రాష్ట్రంలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని.. ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఇదిలా ఉంటే తెలంగాణ నుంచి రాయలసీమ, తమిళనాడు మీదుగా కొరిమన్ ప్రాంతం వరకు ద్రోణి విస్తరించి కొనసాగుతుంది. ద్రోణి ప్రభావంతో ఇవాళ అల్లూరి సీతారామరాజు, పోలవరం జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాపడతాయని అంచనా వేస్తున్నారు. అలాగే శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, కర్నూలు, నంద్యాల, అనంతపురం జిల్లాల్లో అక్కడక్కడా పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. సోమవారం రోజు పార్వతీపురం మన్యం జిల్లా మక్కువలో 44.2 డిగ్రీలు, కర్నూలు జిల్లా చిప్పగిరిలో 43.9 డిగ్రీల చొప్పున గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. సోమవారం రోజు ఏకంగా 289 మండలాల్లో 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయిఏపీలోని పలు జిల్లాల్లో వర్షంతో పాటు పిడుగులు పడే అవకాశం ఉంది కాబట్టి.. రైతులు, పశుకాపరులు చెట్ల కింద ఉండకూడదు. అలాగే ఎండ తీవ్రతను గమనించి ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వృద్ధులు, చిన్న పిల్లలు, గర్భిణిలు జాగ్రత్తగా ఉండాలని.. గుండె సంబంధిత వ్యాధులు, షుగర్, బీపీ ఉన్నవారు ఎండలో ప్రయాణాలు చేయకపోవడమే మంచిది అంటున్నారు. బయటకు వెళ్లేటప్పుడు చెవుల్లోకి వేడిగాలి వెళ్లకుండా టోపీ, రుమాలు ధరించాలని తెలిపారు.

## షర్మిల సైతం పాదయాత్ర..

# పునరాలోచనలో జగన్

**కడప** రాజకీయాల్లో పాదయాత్రలు కొత్త కాదు. కానీ పాదయాత్ర మొదలు పెట్టింది వైయస్ రాజశేఖర్ రెడ్డి. వరుసగా రెండుసార్లు ఓటమితో ఏపీలో పూర్తి నిర్వేదంతో ఉండేది కాంగ్రెస్ పార్టీ. దేశంలో అయితే దాదాపు పది సంవత్సరాలకు పైగా అధికారానికి దూరంగా ఉండేది. అటువంటి సమయంలో పాదయాత్ర చేసి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకు రాగలిగారు మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి. అయితే ఆయన తరువాత ఎంతోమంది పాదయాత్రలు చేసి అధికారంలోకి వచ్చారు. చంద్రబాబుతో పాటు జగన్ మోహన్ రెడ్డి ఈకోవలోకి చేరుతారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి సైతం పాదయాత్ర చేసి అక్కడ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చారు. అయితే ప్రతిపక్షంలో ఉన్న పార్టీలకు పాదయాత్ర అనేది అధికారం తెచ్చిపెట్టి ఒక జడ పదార్థంగా మారింది. అందుకే ఇప్పుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర చేసి మరోసారి వైసీపీని అధికారంలోకి తెచ్చేందుకు వ్యూహరచన చేస్తున్నారు. సరిగ్గా ఇటువంటి సమయంలోనే ఆయనకు తన సోదరి షర్మిల నుంచి పిడుగు లాంటి వార్త వచ్చింది.గతంలో షర్మిల పాదయాత్ర చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జగన్మోహన్ రెడ్డి ఏర్పాటు చేసిన తర్వాత ఆయన అక్రమాస్తుల కేసుల్లో జైలుకు వెళ్లిపోయారు. అయితే కొంతవరకు పాదయాత్ర చేసిన తర్వాత జగన్మోహన్ రెడ్డి అరెస్ట్ జరిగింది. అటు తరువాత షర్మిల ఆ పాదయాత్ర బాధ్యతలు తీసుకున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో సుదీర్ఘకాలం పాదయాత్ర చేశారు. జగన్మోహన్ రెడ్డి లేని లోటును తీర్చారు. ఒక విధంగా 2014లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 67 సీట్లు తెచ్చుకోవడానికి షర్మిల పాదయాత్ర కూడా ఒక కారణం. అయితే షర్మిల పాదయాత్రను స్ఫూర్తిగా తీసుకొని 2017లో జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర చేశారు. 2019 ఎన్నికల్లో అధికారంలోకి వచ్చారు. అలా వచ్చిన తర్వాత షర్మిలను పట్టించుకోవడం మానేశారు. దీంతో షర్మిల జగన్మోహన్ రెడ్డిని కేవలం కుటుంబ పరంగా కాదు రాజకీయంగాను విభేదిస్తూ వచ్చారు. ఇప్పటికీ విభేదిస్తూ వస్తున్నారు.వచ్చే ఎన్నికలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి జీవన్మరణ సమస్యలాంటివి. ఎట్టి పరిస్థితుల్లో ఆ పార్టీ అధికారంలోకి రావాలి. రాకపోతే చాలా ఇబ్బంది కరం కూడా. అందుకే జగన్మోహన్ రెడ్డి సుదీర్ఘకాలం పాదయాత్రకు ప్లాన్ చేశారు. వచ్చే ఏడాది వైయస్సార్ జయంతి రోజున పాదయాత్రను ప్రారంభించి 2029 ఎన్నికల ముంగిట ముగించాలని ప్రణాళిక వేశారు. కానీ ఇప్పుడు షర్మిల సైతం పాదయాత్ర చేసేందుకు సిద్ధపడుతున్నట్లు తెలుస్తోంది. సరిగ్గా జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర చేసే సమయానికి తాను మొదలు పెట్టాలని షర్మిల భావిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే షర్మిల ద్వారా జగన్మోహన్ రెడ్డికి ఎంతలా పొలిటికల్ డ్యామేజ్ జరిగిందో తెలియంది కాదు. అందుకే షర్మిల పాదయాత్ర అంటేనే ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి బెంబేలెత్తిపోతున్నారు.

# వణ్యప్రాణి బలి..

**తిరుపతి** జిల్లా, పీలేరు నియోజకవర్గంలోని యర్రావారిపాలెం మండలం, కోటకాడపల్లి కి సమీపంలోని వ్యవసాయ పొలాల్లో రైతులు, వేటగాళ్లు కలసి కరెంటు తీసి వణ్య ప్రాణులను చంపేస్తున్నారు. నెల రోజుల క్రితం రెండు మదపుటేనుగులను కరెంటు తీసి చంపేసిన ఘటన మండలంలో మరువకనే.. మంగళవారం మరో ఘటన వెలుగులోకి రావడం తీవ్ర కలకలం రేపుతోంది. కరెంటుతో వణ్య ప్రాణులను చంపేస్తున్నా అటవీ, విద్యుత్ శాఖ, ఇతర శాఖల అధికారుల్లో ఏ మాత్రం చలనం లేక పోవడం విశేషం. ఉన్నతాధికారుల పట్టింపులేనితనంతోనే వణ్య ప్రాణులు బలైపోతున్నాయని పలువురు అభిప్రాయపడుతున్నారు. మదనపల్లిలో చిరుత పులి, అడవి పందులు, తంబళ్లపల్లి నియోజకవర్గం లో జింకలు, శేషచల అడవుల్లో దుప్పులు, వాల్మీకి పురంలో అడవి పందులను వేటాడి చంపేసిన ఘటనలు ఉన్నాయి. అన్నమయ్య, తిరుపతి, చిత్తూరు జిల్లాలలో వణ్య ప్రాణాలను కరెంటు తీసి యదేచ్ఛగా చంపి మాంసం విక్రయాలు చేస్తున్న అధికారులు పట్టించుకోకపోవడంతో పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు...

Printed, Published & Owned by JERIPOTHULA SAMPATH, Printed at SRI BALAJI, H.No. 4-4-85, Tilak road, District Karimnagar. 505 001
(T.S)Published at H.No. 3-6-307, Subhash Nagar, Karimnagar MDI: District, Karimnagar -505 001 (T.S) Editor: JERIPOTHULA SAMPATH, RNI NO.
APTEL/2012/53127 CELL:9912758107, telanganavanil@gmail.com